స్థాపితము 1925 రిజిష్టర్ నెం. A 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 46 : : హైద్రాబాద్, శనివారం 18-2-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101343

హైద్రాబాద్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం

శ్రీరామమూర్తి నాయుడు అభిశంసన ప్రతిపాదన పరిశీలనకు

హైద్రాబాదు, ఫిబ్ర 17: హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 22 సభ్యులు శ్రీరామమూర్తి నాయుడు (కాం) అభిశంసన ప్రతిపాదనను పరిశీలించడానికి కార్పొరేషన్ ప్రత్యేక సమావేశాన్ని జరుపవలసినదిగా కోరారు.

ఈ రిక్విజిషన్ నోటీసు కార్పొరేషన్ కార్యదర్శికి అందచేయబడినది. హైద్రాబాదు కార్పొరేషన్ లో 94 గురు సభ్యులున్నారు. వీరిలో 28 సికింద్రాబాదు, 66 హైద్రాబాదుకు చెందినవారు. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సంఖ్యాబలం 49.

హోమియోపతి ప్రాక్టీషనర్లకై కేంద్ర కౌన్సిల్

హైద్రాబాదు, ఫిబ్ర 17: అఖిల భారత హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆర్. పి మిశ్రా కేంద్ర ప్రభుత్వము అఖిల భారత హోమియోపతిక్ మెడికల్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయాలని కోరారు

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ కు వలె ఇట్టి సంస్థను నిర్మాణం చేయడమువల్ల దేశములోని హోమియోపతి ప్రాక్టీషనర్ల కార్యకలాపాల క్రమబద్ధము చేయడానికి వీలవుతుందని అన్నారు వీరు గతరాత్రి వీరికి ఆంధ్రప్రదేశ్ హోమియోపతిక్ అసోసియేషన్ సన్మానము చేసింది. ఆ సందర్భములో వీరు ఈ సూచన చేశారు.

కాంగ్రెస్‌లో సమితి నిర్దుష్టమైన చర్యల తీసుకోవాలి

పూర్వ విధానాలు విఫలమైనా యని ప్రధాని నెహ్రూ ప్రకటన

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 17

కాంగ్రెస్‌లో సమితి అవలంబించిన విధానాలు పూర్తిగా నిష్ఫలమైనవని ఇంకా అవిధానాలనేపట్టి ప్రాకులాడటంకన్నా వ్యర్థమైన పని మరొకటి ఉండబోదని ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

ఆఫ్రికా సమస్యలపై ఏర్పరచబడిన చర్చాగోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని నెహ్రూ సమితి అవలంబించిన విధానాలు కాంగ్రెస్‌లో విఫలము కావడానికి బాధ్యత సమితి సభ్యత్వ రాజ్యాలన్నిటిపై గలదని అన్నారు. కొన్ని ఈ బాధ్యతను ఎక్కువగా పంచుకోవలసి ఉంటుందని సూచించారు.

మధ్యేమార్గాలు కాంగ్రెస్ వ్యవహారాల పరిష్కారంలో విఫలమైనవి వీలయినన్ని నిర్దుష్టమైన చర్యల తీసుకోవలసి ఉంటుందని సమితి భవిష్యత్తే ఇప్పుడు సంశయాస్పదముగా మారిందని ఐక్యరాజ్యసమితి భవిష్యత్తే ఈ విధముగా ఉంటే ఇక ప్రపంచ భవిష్యత్తును గూర్చి గూడా అనుమానాలు, సందేహాలు పెరుగగలవని ప్రధాని నెహ్రూ వివరించారు. సమితికి ప్రపంచ భవిష్యత్తుకు అవినా భావ సంబంధము ఉన్నదన్నారు.

కాంగ్రెస్‌లో సమితి తన విధానాల అమలుపరచడంలో కొన్ని రాజ్యాలు అడ్డం రావడమే కాక అక్కడ వలస పాలనను మరో రూపంలో నెలకొల్పు ప్రయత్నించాయని పాత శిథిలాలపై కొత్త రాజ్యాన్ని సృష్టించ దలచాయని కాంగోనుబిభజించి బలహీనపరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రధాని నెహ్రూ ప్రకటించారు. లుముంబా హత్య అంతర్జాతీయ నేరమని ఇది ఆఫ్రికా చరిత్రలోనే ప్రధాన ఘట్టమని లుముంబా గొప్ప చారిత్రక వీరునిగా అమరునిగా మారాడని వర్ణించారు.

చంద్రభాన్ గుప్తపై విశ్వాసప్రకటన

లక్నో, ఫిబ్ర 17

యు. పి. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ దాని నాయకుడు చంద్రభాన్ గుప్తపై సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించింది.

ఉరుగ్వేతో దూత్యసంబంధాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

భారత-ఉరుగ్వే ప్రభుత్వాల మధ్య యిప్పుడు నెలకొన్న స్నేహ సంబంధాలను మరింత పటిష్ఠం చేసేందుకు దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని ఉభయ ప్రభుత్వాలూ నిర్ణయించాయి.

కటాంగాకు జెట్ విమానాలు

ఎలిజబత్‌విల్లె, ఫిబ్రవరి 17

ఫ్రాన్సులో తయారయిన జెట్ విమానాలు కటాంగాకు సరఫరా అవుతున్నాయనిఇక్కడిసమితివర్గాలుతెలుపుతున్నాయి. ఈ విమానాలు నేరుగా ఫ్రాన్సునుండి సరఫరా అవుతున్నదీ లేక మరెక్కడి నుండి పంపబడుతున్నదీ. తెలియదు వీనిని సులభంగా ఫైటర్ విమానాలుగా మార్చుకోవచ్చును.

కలకత్తాకు ఎలిజబత్ రాణి రాక

మూడురోజుల మకాం

కలకత్తా, ఫిబ్రవరి 17

దుర్గాపూర్ ఉక్కుకర్మాగారాన్ని సందర్శించిన పిమ్మట ఎలిజబత్ రాణి కలకత్తాను మూడురోజులపాటు సందర్శించడానికై వచ్చింది నేటి మధ్యాహ్నం 3.34 నిముషాలకు ఖ్రిటిష్ రాణి విమానం డమ్ డమ్ విమానాశ్రయానికి చేరింది వీరికి పద్మజా నాయుడు పశ్చిమబెంగాల్ గవర్నర్ డాక్టర్ బి. సి. రాయ్ ముఖ్యమంత్రి స్వాగతం చెప్పారు.

హైద్రాబాద్ జిల్లా పరిషత్తు బడ్జెటు

జనరల్ బాడీ ఆమోదం

హైద్రాబాద్, ఫిబ్రవరి 17

హైద్రాబాదు జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం 1961-62 బడ్జెట్‌ను ఆమోదించినది. దీనిలో రు 4590547 ఖర్చు ప్రతిపాదింపబడినది 1961-62 సంవత్సరానికై చూపబడిన ఆదాయం రు. 4602854. ఈ బడ్జెటులో ఏడు మిడిల్ స్కూళ్ళను ఉన్నతపాఠశాలలు గాను 20 ప్రాథమిక పాఠశాలలను మాధ్యమిక పాఠశాలలుగాను మార్చుటకు అవకాశం కల్పించబడింది.

పౌరులతో సంబంధాలు పెంచుకోడానికి చర్చా సభలు అవసరం

కార్యకర్తల సభలో శ్రీ జీలానీ ఉద్బోధ

హైద్రాబాదు, ఫిబ్రవరి 17

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి లఘుపరిశ్రమలను నెలకొల్పి వాటిని సమర్థవంతంగా నిర్వహించటమే మార్గమని స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుడు శ్రీ ఎస్. ఎం. జీలానీ యీ మధ్యచేసిన ప్రసంగంలో పేర్కొన్నారు.

శ్రీ జీలానీ హిమాయత్ నగర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేషను ప్రతినిధి ఆయన తన నియోజక వర్గానికి చెందిన కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ ఇంకా ఇలాఅన్నారు. నిరుద్యోగ సమస్యను నివారించాలని ప్రభుత్వం ఆతురత చూపటమే కాకదానికొరకు అవసరమయిన చర్యలు తీసుకోడానికి నిర్ణయించుకొన్నది ఈచర్యలు తీసుకొనడంలో చురుకుదనం చూపాలి.

ఇంకా ఆయన నియోజకవర్గంలో నివసిస్తున్న వారి సమస్యలను యిబ్బందులను గుర్తించి వారి నుంచి అభివృద్ధికి చెందిన సలహాలను తీసుకొనుటకు కార్యకర్తలు తయారు కావాలని సూచించారు. పౌరులతో పరిచయ సంబంధాలు సహకారం పెంచుకొనుటకు లేక వృద్ధిచేసుకొనుటకు వీలుగా చర్చా సమావేశాలేర్పాటు చేయాలని, దానిద్వారా చిన్న పెద్ద తారతమ్యంలేకుండా ప్రజాసేవచేయడానికి వీలుచిక్కుతుందని హిమాయత్‌నగర్ ప్రతినిధి శ్రీ జీలానీ ఉద్బోధించారు.

ఆస్తి, డ్రైనేజి పన్నుల హెచ్చింపు కుసమర్థన

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1961-62 బడ్జెటు ప్రతిపాదనలపై చర్చ

హైద్రాబాదు, ఫిబ్ర 17

పన్నుల వసూళ్ళు బకాయి పడకుండా హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ జాగ్రత్తగానే వ్యవహరిస్తున్నదని వసూలు కావలసిన పన్ను మొత్తాలు చాలా కొద్దేనని 196 - 62వ సంవత్సరపు నగర మున్సిపల్ బడ్జెటుపై చర్చలు జరిగినప్పుడు నేటిఉదయం కార్పొరేషన్ సమావేశములో కమిషనర్ శ్రీ సి. ఎన్. శాస్త్రి స్పష్టపరచారు.

శ్రీ శాస్త్రి ఆస్తి పన్నులోను డ్రయినేజి సెస్‌లోను చేసిన హెచ్చింపును సమర్థించారు. భారత దేశములోని పెక్కు ప్రధాన కార్పొరేషన్‌లతో పోల్చిచూచిన హైద్రాబాదు నగరములో ఆస్తిపన్ను తక్కువగానే ఉన్నదని కొన్నిచిన్న మున్సిపాలిటీలలోను ఆస్తిపన్ను అధికంగానే ఉన్నదని ఉదాహరణల ఇచ్చారు. హైద్రాబాదులో ఆస్తిపన్ను 15 శాతము ఉంటే మద్రాసులో ఇది 21 శాతము గుంటూరులో 29 శాతము తెనాలిలో 88 శాతము ఉన్నదన్నారు.

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు 1955- 56 ఆస్తిపన్ను ఆదాయం రు. 25 లక్షలు ఉండగా ఇది 1960-61లో రు. 46 లక్షలకు పెరిగింది. ఈ పెరుగుదల పన్ను హెచ్చింపువల్ల కాదని మున్సిపల్ ఉద్యోగబృందం పన్ను సరిగా వసూలు చేయడం వల్లనేనని శ్రీ శాస్త్రి తెలిపారు. ఆస్తిపన్ను మదింపుకయి రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఒకదాన్ని నగర కార్పొరేషన్ వీలువ ఉద్దేశిస్తున్నదని సూచించారు. ఆస్తిపన్ను వసూలులో కార్పొరేషన్ ఎట్టి ఇబ్బందుల ఎదుర్కొంటున్నదీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గూడా కార్పొరేషన్‌కు రాబడిని వృద్ధిచేసుకోవలసినదిగా తడవతడవకు విజ్ఞప్తి చేస్తున్నదని ఆస్తిపన్ను మదింపువల్ల రాబడి పెరుగగలదని కమిషనర్ ఆశించారు.

ఆస్తిపన్ను తర్వాత కార్పొరేషన్ రాబడి వద్దులలో ప్రధానమయినది ఆస్తిపన్ను. దీని నిర్వహణ క్లిష్టమయినదని దీనిని సక్రమంగా నిర్వహించేందుకు తగుకృషి జరుగుతున్నదని తెలిపారు.

సుల్తాన్ సలావొద్దీన్ ఒవాసి (మజ్లిస్ పార్టీ నాయకుడు) ఆస్తి మరియు మురుగు కాలువల పన్ను హెచ్చింపును విమర్శించారు.

గులామ్‌యాజ్దాని (కాం) పన్నుల హెచ్చింపును సమర్థించారు. షమ్‌బొద్దీన్ (మజ్లిస్) తదితరులు చర్చలో పాల్గొన్నారు

ఆంధ్రలో ఖర్చుపెట్టబడిన తెలంగాణా డబ్బు

రాబట్టు విషయంలో సలహా లిచ్చుటకు ఉపసంఘ నియామకం

హైద్రాబాదు, ఫిబ్రవరి 17

ఆంధ్రప్రాంతంపై ఖర్చుపెట్టబడిన తెలంగాణాకు చెందిన రు. 21కోట్లను రాబట్టుటకయి సలహానిచ్చుటకు తెలంగాణ ప్రాంతీయ సంఘం నిన్నసాయంత్రం సమావేశమై డా॥ చెన్నారెడ్డి అధ్యక్షతన శ్రీయుతులు పి. వి. నరసింహారావు, గోపాల్ రావు ఎర్రోజు, రావినారాయణరెడ్డి, బి. ఎల్లారెడ్డి, శ్రీమతి షబ్జహాన్ బేగం సభ్యులుగా గల ఒకఉపసంఘాన్ని నియమించింది. ఈ ఉపసంఘం మార్చి 6 లోగా నివేదికను సమర్పిస్తుందట. నివేదిక అందుటతోనే ప్రాంతీయ సంఘం ప్రత్యేకంగా సమావేశమై దానిపై చర్చ జరుపునని తెలియుచున్నది.

ఒరిస్సా మిశ్రమ మంత్రివర్గం

భువనేశ్వర్, ఫిబ్రవరి 17

ఒరిస్సా ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణ మెహతాబ్ నిన్న యిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తాను కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డికి వ్రాసిన కొన్ని ముఖ్యాంశములకు స్పష్టమైన సూచన రానిచో కాంగ్రెసు-గణతంత్ర మిశ్రమ మంత్రిత్వానికి రాజీనామా యివ్వగలనని ప్రకటించారు.

నిన్న సంజీవరెడ్డికి, రాష్ట్రసరఫరా మంత్రి నీలామణి రౌతరిద్వారా లేఖ పంపబడెను

మిశ్రమ ప్రభుత్వమును త్వరగా రద్దుచేయవలెనని మెజారిటీ కాంగ్రెసు సభ్యులు కోరుచున్నట్లు, నూతన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బిజయానంద పటనాయక్, శ్రీ మెహతాబ్‌కు వ్రాసిన లేఖ కూడ జతపర్చబడెను.

శ్రీ మెహతాబ్ శ్రీ సంజీవరెడ్డిని తన లేఖలో కోరిన ముఖ్యాంశములివి:- (1) మిశ్రమ ప్రభుత్వం ఎప్పుడంతము కావలెను, (2) రాష్ట్రశాసన సభలో గవర్నర్ ఉపన్యాసమునకు కృతజ్ఞతాప్రతిపాదన (నిన్న) కావింపబడెను) ఆమోదింపబడవలెనా లేదా (3) ప్రస్తుత మంత్రివర్గము, శాసనసభయందు బడ్జెటును ప్రతిపాదింపవలెనా లేదా?

అయూబ్ ప్రకటనపై వాయిదా తీర్మానం

లోకసభలో అనుమతి నిరాకరణ

కొత్తఢిల్లీ, ఫిబ్ర 17

ఈ మధ్య జబల్‌పూర్‌లో జరిగిన సంఘటనల గూర్చి పాక్ అధ్యక్షులు యూబ్‌ఖాన్ చేసిన ప్రకటనపై వాయిదా తీర్మానంద్వారా లోకసభలో చర్చను జరుపుటకు ప్రజా సోషలిస్టు సభ్యులు కొందరు ప్రయత్నించారు. అయితే వీరి వాయిదా తీర్మానానికి స్పీకర్ అనుమతివ్వ నిరాకరించారు.

డామన్ సరిహద్దులో కానిస్టేబుల్ హత్య

బొంబాయి, ఫిబ్ర 17

పోర్చుగీస్ సరిహద్దుపై డ్యూటీలో నున్న ఒక బరోడా ఎస్. ఆర్. పి కానిస్టేబుల్‌ను డామన్ సరిహద్దులో దొంగ వ్యాపారులు మొన్న చంపివేశారు. కానిస్టేబుల్ వారిదగ్గరదొంగ సొమ్ము ఉండుటను గ్రహించి వారి నడ్డగించగా అందరూ అతనిపై బడి చంపి ఒక బావిలో వేశారట.

భారతదేశంలో కొత్త ఫ్రెంచి రాయబారి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

భారతదేశంలో ఫ్రాన్సు రాయబారిగా శ్రీ జేన్‌పాల్ గార్నియర్ నియమితులయ్యారు.

1949 నుంచి 1955 వరకూ హేగ్‌లోనూ, 1959 ఏప్రిల్ నుంచి వ్రేగ్‌లోనూ ఆయన ఫ్రాన్సురాయబారిగా పనిచేశారు ఆయన వయస్సు 56 సంవత్సరాలు.

డాక్టర్ వి. ఎస్. కృష్ణ భౌతికకాయం

విజయవాడకు తేబడుట

విజయవాడ, ఫిబ్రవరి 17

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్‌మన్ డాక్టర్ వి. ఎస్. కృష్ణ భౌతికకాయం నేడు ఇక్కడికి ప్రత్యేక విమానంలో తేబడినది. దా దా పు వెయ్యిమంది తమ శ్రద్ధాంజలిని అందచేయడానికి గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. ఆంధ్ర శాసన మండలి డిప్యూటీ చైర్‌మన్ జి. ఎస్. రాజు, నార్ల వెంకటేశ్వరరావు, ఎం. పి. కాకాని వెంకటరత్నం ఎమ్. ఎల్. విజయవాడ గుంటూరు గుడివాడ ఏలూరులలోని వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు వీరి భౌతికకాయాన్ని పూలమాలలతో అలంకరించారు.

కోసినదిలో రెండు పడవల మునక

కనీసం 50 మంది మృతిచెంది ఉంటారని అంచనా

భోగార్డియా, ఫిబ్రవరి 17

శృంగేశ్వర్ అస్థాన్ సంతతో పాల్గొని వస్తున్న ప్రయాణీకులు దాదాపు 50 మంది కోసినదిలో మరణించారని భావించబడుతున్నది. వీరు ప్రయాణం చేస్తున్న రెండు బోట్లు నదిలో మునిగిపోయినవి.

రాజస్థానులో నూనెకై అన్వేషణ

మూడవ ప్రణాళికా కాలంలో జరుగగలదని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 17

మూడవ ప్రణాళికా కాలములో రాజస్థాన్‌లోని జైసాల్మార్ ప్రాంతములో నూనెకై అన్వేషణలు జరుగగలవని నేడు లోకసభలో గనులు, ఇంధనశాఖ మంత్రి శ్రీ కె.డి. మాలవీయ తెలిపారు.

హరిశ్చంద్ర మాథుర్ మరి కొందరు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ స్టాండర్డువాక్యూమ్ ఆయిల్ కంపెనీ మాత్రమే కాక మరో రెండు విదేశీ ఆయిల్ కంపెనీలు జైసాల్మార్ ప్రాంతములో నూనెగనులకై అన్వేషణ సాగించ ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఇందులో ఒకటి అమెరికన్ సంస్థ, ఒకటి ఫ్రెంచిసంస్థ.

తిరుపతిలో కేంద్ర సంస్కృత ఇన్‌స్టిట్యూట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

ఆంధ్రప్రదేశ్ నందలి ప్రసిద్ధ క్షేత్రమైనతిరుపతిలో కేంద్రసంస్కృత ఇన్‌స్టిట్యూట్ స్థాపించబడుతుందని లోకసభలో నేడు శ్రీ వాజ్‌పాయ్‌కి వ్రాతమూలకంగా యిచ్చిన సమాధానంలో డా. కె. ఎల్. శ్రీమాలి తెలియజేశారు. తిరుపతి దేవస్థాన అధికారులు శాశ్వతాలికంగా ప్రాచ్య భాషా ఇన్‌స్టిట్యూట్ భవనాన్ని సంస్కృత ఇన్‌స్టిట్యూట్‌నకు యిచ్చుట కంగీకరించారని కూడ ఆయన తెలిపారు.

గినీయందలి సమితి ప్రవీణులు

వెంటనే ఉపసంహరింపబడాలని అధ్యక్షుని అభ్యర్థన

న్యూయార్కు, ఫిబ్ర 17

అంతర్జాతీయ సమితి ప్రవీణులను, సలహాదారులను అందరినీ తనదేశం నుంచి తక్షణమే ఉపసంహరించుకోవాలనీ సమితి ప్రధాన కార్యదర్శి, ఆయన ప్రధాన సహచరులు రాజీనామా ఇవ్వాలనీ గినీఅధ్యక్షులు సెకోటూరే అభ్యర్థించారు.

పోచంపాడు ప్రాజెక్టుకై కేంద్రంవద్దకు రాయబారం

మంజూరు చేసే అవకాశాల పరిశీలనకు హామీ

హైద్రాబాద్, ఫిబ్ర 17

మూడవప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టును చేపట్టే విషయమై ఆర్థిక వనరుల కల్పన గూర్చి తాము పరిశీలించగలమని కేంద్ర ప్లానింగుమంత్రి గుల్జారీలాల్ నందా యిక్కడ నుండి వెళ్ళిన ముగ్గురుసభ్యుల ప్రతినిధి వర్గానికి హామీ యిచ్చారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం.ఎల్.ఏ. నాయకత్వాన ముగ్గురు సభ్యులప్రతినిధివర్గం ఢిల్లీకి వెళ్లిప్లానింగు కమిషన్ డిప్యూటీ చైర్‌మన్ శ్రీ జి.ఎల్. నందా, కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి హాఫీజ్ మహ్మద్ ఇబ్రహీం, ఉపమంత్రి షైసుఖ్‌లాల్ హాతీ, శ్రీ సి. ఎమ్. త్రివేది యాదవ మోహన్, కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ సభ్యుడు శ్రీ బి ఎన్. నాగ్ ప్లానింగుకమిషన్ టెక్నిక్ అడ్వయిజర్ శ్రీ కుష్‌లానీ. ప్లానింగు కమిషన్ డైరెక్టరును కలిసింది.

శ్రీ వి. గోపాల కృష్ణయ్య ఈ ప్రాజెక్టును వెంటనే మంజూరు చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. నదీజలాల పంపకమునుగూర్చి ఆంధ్ర. మైసూరు, మద్రాసు లమధ్య ఉత్పన్నమయిన వివాదంవల్లా ఈ ప్రాజెక్టును మంజూరు చేయకుండా ఆపవలసిన అగత్యంలేదని గూడా ఈ ప్రతినిధివర్గం సభ్యులు ఢిల్లీ పెద్దలకు విశదంచేశారు. తెలంగాణా ప్రజలు ఈ ప్రాజెక్టు సత్వరంఅమలుజరగాలని ఆశలు పెట్టుకొని ఉన్నారని ఈప్రాజెక్టుకై తెలంగాణా నిధులను విడుదల చేయవచ్చునని తెలుస్తున్నదని ప్లానింగు కమిషన్ సభ్యులు యితర అధికారులు వీరు తెలిపిన అంశాలను వివి సంతృప్తిని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై పూర్తి వివరాలతో కూడిన సాంకేతిక నివేదికను అందచేసుకుం టాగుండ గలదని అభిప్రాయపడినారు.

ద్విసభ్యనియోజకవర్గాల రద్దు బిల్లు

ప్రథమ పరిశీలన పూర్తి

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 17

లోకసభద్విసభ్య నియోజకవర్గాల రద్దుబిల్లు ప్రథమ పరిశీలనను నేడు పూర్తిచేసింది. ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు పంపాలన్న మహావీర్ త్యాగి సవరణ త్రోసివేయబడినది.

యు. పి. గవర్నర్

డాక్టర్ రామకృష్ణారావు రాక

హైద్రాబాదు, ఫిబ్ర 17

గుంటూరులో కాశీకృష్ణాచార్య సంస్కృత సామ్రాజ్యపట్టాభిషేకోత్సవానికి అధ్యక్షత వహించి ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బి. రామకృష్ణారావుగారు నేటి ఉదయం హైద్రాబాదుకు వచ్చారు రేపు వీరు ఢిల్లీ వెళ్ళుతారు.

వైజాగ్ నగరాభివృద్ధి పథకాలు

అంచనాల వివరాలు

హైద్రాబాదు, ఫిబ్ర 17

విశాఖపట్నానికి సంబంధించిన నీటి సరఫరా, మురుగు నీరు కాలువలు మెరీనా బీచ్ మళ్ళింపు కార్యక్రమానికి సంబంధించిన పథకాలు రూపొందించబడ్డాయని తెలుస్తున్నది. నగరంలో మంచినీటి సరఫరా పథకం అమలు జరపడానికి 4 కోట్ల రూపాయలు ఖర్చుఅవుతుందని, దీని ద్వారా గోస్తనీ నదినీటిని పారిశ్రామిక వాడలలో నివసించే వారి నీటి అవసరాలను తీర్చవచ్చునని భావించబడుచున్నది. ఈ పథకం కొరకు ప్రభుత్వం యిదివరకే 15 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

నగరంలో మురుగు నీరు పారుదల పథకం ప్రవేశపెట్టుటకు 1.40 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని అంచనా వేయబడింది. బీచ్ మళ్లింపు కార్యక్రమ నిర్వహణకు 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది.

చైనాచే భారత వాయుపరిధి ఉల్లంఘన

గత నవంబరు, డిసెంబరులలో జరిగినట్లు లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్ర 17

భారత వాయుపరిధిని చైనావిమానాలు ఉల్లంఘిస్తూనే ఉన్నాయని గత నవంబర్‌లోను, తర్వాతడిసెంబర్ ఆఖరులోను ఇట్టి సంఘటనలు జరిగాయని నేడు లోకసభలో వెల్లడి చేయబడినప్పుడు గస్యా అమెరికన్ యు 2 విమానాన్ని కూలగొట్టినటుల వీరిని ఎందుకు కూలగొట్టించలేదని పలువురు సభ్యులు ప్రశ్నించారు.

ప్రధాని నెహ్రూ సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ సైన్యంలో ఎంతో అగ్రగామినాడన్న రష్యా తన వాయుపరిధిపై ఎగిరే అమెరికన్ గూఢచారివిమానాల కూలగొట్టుటకు నాల్గయిదేండ్లు తీసుకున్నదని యిట్టి అంశాలపై వాస్తవమెంటులో చర్చించడము వలన ప్రయోజనము యేమీ లేకపోగా శత్రువులకే లాభం కలుగుతుందని వివరించారు.

హైద్రాబాద్ నగర బడ్జెటుకు కార్పొరేషన్ ఆమోదం

వివిధ నగరాభివృద్ధి పనులకు రు.21 లక్షల కేటాయింపు

హైద్రాబాదు, ఫిబ్రవరి 17

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ జంటనగరాలకై 1961 62 సంవత్సర బడ్జెటును ఆమోదించినది. ఇందు హైద్రాబాదు విభాగమునకు రు, 12339 57 (ఇది రు. 1690ఎక్ కొరతను చూపుతున్నది) సికింద్రాబాదుకై రు. 3332061 లతో సమాన ఆదాయ వ్యయముగల బడ్జెటు ప్రతిపాదనలు కలవు.

జంటనగరాల కార్పొరేషన్‌ల విలీనీకరణ తర్వాత ప్రతిపాదింప బడిన తొలిబడ్జెట్ ఇదే. ఈ బడ్జెటు ప్రతిపాదనలను స్టాండింగ్ కమిటీ సిద్ధము చేయగా ఈ కమిటీ చైర్‌మన్ ఎమ్. బాబూరావు వీనిని కార్పొరేషన్ సమావేశంలో ప్రతిపాదించారు. కార్పొరేషన్ సమావేశానికి మేయర్ పేదప్రకాశ్ దుసాజ్ అధ్యక్షత వహించారు.

డ్రైనేజికనెక్షన్‌లు ఉన్నవారిపైనే ఒక శాతం సెస్‌ను హెచ్చించాలని ఈ హెచ్చింపును అందరిపైనావిధించరాదన్న మున్సిపల్ కాంగ్రెసుపార్టీ నాయకుడు ఎమ్. ఆర్. శ్యామ్‌రావు సవరణను కార్పొరేషను ఆమోదించింది.

సికింద్రాబాదు డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం యిచ్చేగ్రాంటు రు 5లక్షలు లభిస్తున్నది. హైద్రాబాదుకు గత రెండు సంవత్సరాలనుండి ఈ గ్రాంటు లభించడం లేదు. 1959- 60 సంవత్సరానికి హైద్రాబాదుకు ప్రభుత్వం రు. 1890000 గ్రాంటును ఇచ్చినది. రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాదు డివిజన్ తన ఆదాయాల వనరుల పెంచుకోవాలని కొంతకాలం నుండి ఒత్తిడి చేస్తున్నది ప్లాచ్ పద్ధతిన పెంచబడిన ఆస్తిపన్ను డ్రైనేజి పన్నులో చేయబడిన ఒక శాతం హెచ్చింపు కార్పొరేషన్‌కు రు. 8 లక్షలనుండి 4 లక్షల ఆదాయాన్ని తేగలదని భావింపబడుచున్నది. హైద్రాబాదులోగల 85104 ఇండ్లలో 15వేల ఇండ్లకు డ్రయినేజి కనెక్షన్‌లు కలవు. ఈ సంవత్సరము డ్రయినేజి కనెక్షన్‌లు ఇవ్వబడగలవని కమిషనర్ సి ఎస్. శాస్త్రి తెలిపారు.

ఆస్తివిలువనుబట్టి ఆస్తిపన్ను ఈవిధముగా హెచ్చింప నిర్ణయింపబడినది:- రు. 100 నుండి రు 200 వరకు 15 శాతం రు 2 వేలనుండి రు. 3500 వరకు 16 శాతం రు. 3500 నుండి రు. 5 వేలవరకు 17 శాతం రు. 5 వేలకు మించిన ఆస్తులపై 18 శాతం. ఆబిడ్ రోడ్డులో గ్రామర్ స్కూలువద్ద సబ్ వే నిర్మాణానికి రు. 1 లక్ష కేటాయించబడినది. క్రొత్తపనులకై రు.21 లక్షలు కేటాయించబడినవి. సబ్ నిర్మాణం బదులు ఆరోగ్య పారిశుద్ధ్య కార్యక్రమానికి ఆ లక్షరూపాయల వ్యయపరచాలని కోరుతూ మజ్లిస్ యు.సి.సి. నాన్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.

ముజఫర్‌పూర్‌కు భూకంపపు తాకిడి

ముజఫర్‌పూర్, ఫిబ్రవరి 17

నేటిఉదయం 10 గంటలకు ముజఫర్‌పూర్ పట్టణం భూకంపపు తాకిడికి గురిఅయినది ప్రజలు ప్రాణభీతిచే వీధులలో పరుగెత్తారు. నేటి మధ్యాహ్నం వరకు ఎట్టిప్రాణనష్టం కల్గినటుల వర్తమానం అందలేదు.

జంటనగరాలలో వ్యభిచారం

నిర్మూలనకు నగరపోలీసు ప్రయత్నం

హైద్రాబాదు, ఫిబ్రవరి 17

వ్యభిచారానికై బాలికలను సంపాదించే వ్యక్తులపట్టికను సిద్ధంచేసి వారిని శిక్షించడానికి నగరపోలీసు వారు కృషి చేస్తున్నారు. ఈ మధ్య పెక్కు హోటళ్ళు సారాదుకాణాలలో వ్యభిచార వ్యాపారం హైద్రాబాద్ నగరంలో పెరిగిపోయింది. తమ భాగాదార్లకై హోటళ్ళు బార్ ల నిర్వాహకులు బాలికలను సంపాదించి పెడ్తున్నారు.

నగరములో లుముంబా అనుకూల ప్రదర్శనలు

పోలీసు లాఠీఛార్జివలన 12 మందికి గాయాలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 17

మోజ్జంజాహి మార్కెట్ వద్ద గల యు. ఎస్. సమాచార గ్రంథాలయం ముందు సమితి కార్యదర్శి హోమర్ షెల్డ్ పేర బొమ్మను తగులబెట్టడానికి కొందరు లుముంబా అనుకూల ప్రదర్శకులు ప్రయత్నించగా వారిపై పోలీసులు దాడిచేశారు. తత్ఫలితంగా 12 మంది గాయపడినారు గాయపడినవారిలో శాసనమండలిలో ప్రతిపక్ష ఉపనాయకుడు కొల్లాపెంకయ్య శాసనసభ్యుడు వి. గోపాలకృష్ణయ్యగారు. పోలీసులు కమ్యూనిస్టునాయకుడు కె ఎల్. మహేంద్ర మరో నిర్దోషిని తమ కస్టడీలోనికి తీసుకున్నారు. మోజ్జంజాహి మార్కెట్ వద్ద తంగో శాంతిభద్రతల పరిపోషణకై పోలీస్ సిబ్బంది ఉంచబడినది.

మామూలు జలుబు

నిరోధానికి కొత్తమందు

లండన్, ఫిబ్రవరి 17

మామూలు జలుబు నిరోధానికి ఉపయోగపడే కొత్త కొత్త టీకాల్ని వర్ధతిని కనిపెట్టినట్లు లండన్ లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ రిసెర్చి డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ సి. హెచ్. ఆండ్రూస్ ఇటీవల ప్రకటించారు. మామూలు జలుబు వ్యాధిని కలిగించే క్రిములను శోధన నాళికలో పెంచడము సాధ్యమైనదని ఆ సంస్థ సంవత్సరము కిందట ప్రకటించింది. జలుబును కలిగించే రెండు రకాల క్రిములను 30 దాకా పెంచారు. ఆ సంగతిని మిగతా పరిశోధనాలయాలు ధ్రువపరిచినవి. వీటి సహాయముతో శరీరములో జలుబు క్రిముల వల్ల వచ్చే మార్పులను పరిశోధించి నిరోధక టీకాలను తయారు చేస్తారు. ఇంకా చాలా పరిశోధనలు జరుగవలసిఉన్నవి

పురపాలక సంఘాలందు స్త్రీలనుప్రోత్సహించాలి

శ్రీ దుసాజ్ అభిప్రాయం

పూనా, ఫిబ్రవరి 17

స్వతంత్ర భారతములో పురపాలక సంఘములందు అధిక బాధ్యతలను వహించుటకు హెచ్చు సంఖ్యలో స్త్రీలను ప్రోత్సహించాలని, పురపాలక సంఘాలందు ముఖ్యముగా ఆరోగ్య, విద్యావిషయాలే ఉంటాయి కనుక స్త్రీలే వాటికి అర్హులైనవారని హైదరాబాదు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ పూనా పురపాలక సంఘ 11వ స్థాపకోత్సవములో నిన్నరాత్రి ఉపన్యసిస్తూ అభిప్రాయపడ్డారు. శ్రీ దుసాజ్ యీ ఉత్సవాలందు ముఖ్యాతిథులుగా పాల్గొంటున్నారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములందు మొత్తము 94 గురు సభ్యులకుగాను స్త్రీలు 5 గురు మాత్రమే ఉన్నట్లు శ్రీ దుసాజ్ వెల్లడించారు. ప్రాథమిక విద్యాభివృద్ధి పూనా పురపాలక సంఘము చేయుచున్న కృషిని ఆయన ప్రస్తుతించారు.

దేశమంతటా పురపాలక సంఘాలు పరస్పరము సంబంధాలుంచుకొనుటకు యేర్పాటు చేయుట లాభకరమైనదని ఆయన సూచించారు.

ఇదంపల్లిలో కాంగ్రెస్ సభ

మార్చి మొదటి వారంలో

దేవరకొండ, ఫిబ్ర 17

ఇదంపల్లిగ్రామములో కాంగ్రెస్ మహాసభ తాలూకా యువజన కాంగ్రెస్ అధ్వర్యాన వచ్చేనెల మొదటి వారంలో జరుపుటకు శ్రీధరి వరాంకుశం రెడ్డి, శ్రీ. మల్‌రెడ్డి మల్లారెడ్డి. యం నారాయణరెడ్డి. దొండేటి రామచంద్రారెడ్డి, పన్నపు రెడ్డినర్సిరెడ్డిగార్లు కృషిచేస్తున్నారు.

మహాసభలో ఉపన్యాసకులుగా తాలూకా, జిల్లా, రాష్ట్రనాయకులను ఆహ్వానించుటకు, వెయ్యిమంది కార్యకర్తలకు భోజనసదుపాయాలు కల్గించుటకు పెద్దయెత్తున సన్నాహాలు జర్గుచున్నవి.

పబ్లిక్, ప్రయివేటు రంగాల పరస్పర సహకారం

దేశాభివృద్ధికి అవసరమని శ్రీ దేశాయి సృష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 17

దేశమును సస్యశ్యామలముగా, ఐశ్వర్యవంతంగా రూపొందించుటకు పబ్లిక్, ప్రయివేటురంగాలు పరస్పర సహకారముతో కృషి చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్నచట భారతీయ పెట్టుబడి కేంద్రమునారంభిస్తూ కోరారు.

విదేశాలలో యింతకు క్రితంకన్న యిపుడు భారతీయ ప్రజాళికా ప్రగతి మంచిగా అర్థమవుచున్నదని, యిట్టి సమయములో భారతీయ పెట్టుబడి కేంద్రం స్థాపించబడుట సంతోషదాయకమని, యీ కేంద్రం విదేశీ పెట్టుబడుల నాకర్షించుటకు కృషి చేయాలని శ్రీ దేశాయ్ అన్నారు.

రష్యా డిమాండుకు హామర్‌షెల్డు నిరాకరణ

న్యూయార్క్, ఫిబ్రవరి 17

తాను రాజీనామా ఇవ్వాలన్న సోవియట్ రష్యా ప్రతిపాదనను సమితి కార్యదర్శి హామర్ షెల్డు నిరాకరించాడు. మరో పరిస్థితుల్లో అయితే తాను భద్రతా మండలి యొక్క సభ్యత్వ అగ్రరాజ్యాల కోర్కెను మన్నించే వాడినేనని కాని ఇప్పుడు రాజీనామా ఇచ్చిన ప్రత్యామ్నాయ వ్యక్తి దొరకక వ్యవహారాలు మరింత క్లిష్టమవుతాయని అన్నాడు.

కార్తీక సం॥ ఫాల్గుణ శు॥ చవితి
రా 2-45 ఉ భా ప 12-59
రా 12-30 మొ; 2-2 వరకు
(శాలివాహన శకము: 29-11-1882)
18-2-1961 శనివారము

> "యానాసనాన్న పాన విధానాదుపద బతితు బెరసి తాం బతితుండగున్ మాన పుం దు దపోముఖ ధర్మానుష్ఠానములం జాచు నక్కిల్బిషమున్".
>
> — భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 18

శనివారము

సరిహద్దు చర్చలు-భారతప్రభుత్వ నివేదిక

భారత ప్రధాన మంత్రి మరియు చైనా ప్రధాన మంత్రి సుమారొక సంవత్సరము క్రింద జరిపిన సంప్రదింపుల ఫలితముగా సరిహద్దు సమస్యలను గూర్చి ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులు ప్రాతిపదికమైన చర్చలు జరుపవలెనని నిర్ణయించుట జరిగియుండెను. ఆ నిర్ణయాను సారము యీ చర్చలు ఢిల్లీలోను, పెకింగ్‌లోను, రంగూన్‌లోను కొంతకాలము జరిగినవి. తత్ఫలితముగా భారత ప్రభుత్వ ప్రతినిధులు ఒక నివేదికను, చైనా ప్రభుత్వ ప్రతినిధులు మరొక నివేదికను తమ తమ ప్రభుత్వాలకు సమర్పించినారు. ఈ నివేదికలను భారత ప్రధాన మంత్రి పార్లమెంటుకు సమర్పించియున్నారు. భారత ప్రభుత్వ ప్రతినిధులు సమర్పించిన నివేదిక సమగ్రమై, సరిహద్దు సమస్యల స్వరూపమును చక్కగా వెల్లడిజేయుచున్నది.

ఈ నివేదికలోని అంశాలను గమనించినప్పుడు, యీ చర్చలలో పాల్గొనిన భారత ప్రభుత్వ ప్రతినిధులు తమ కర్తవ్యమును మిక్కిలి సమర్థవంతముగా నెరవేర్చినారని ఋజువగుచున్నది. ఆరు నూర్ల పేజీలు గల యీ నివేదిక చైనా వాదములోని అసంగత్వమును, అసత్యమును బాగుగా నిరూపించుచు, చైనా ప్రభుత్వముయొక్క దురాక్రమణ మనస్తత్వమును, భారతప్రభుత్వమును మోసగించవలెనను దురుద్దేశమును అసందిగ్ధముగా వెల్లడిజేయుచున్నది. ఈ సందర్భమున భారతదేశము ప్రజాస్వామ్య సంప్రదింపులలో పాల్గొనిన ప్రతినిధుల కృషిని ప్రత్యేకముగా ప్రశంసించవలసియున్నది. చైనా ప్రభుత్వ ప్రతినిధులు గావించిన వితండవాదమును మిక్కిలి ప్రతిభావంతముగా ఖండించి, ప్రపంచానికి సత్యమును వెల్లడిజేసిన భారతప్రభుత్వ ప్రతినిధులు సర్వవిధాల అభినందనీయులై యున్నారు.

ఈ నివేదిక వలన చైనా దురుద్దేశాల స్వరూపము ప్రపంచానికి బాగుగా తెలియుచున్నది. ప్రస్తుతము గావించిన దురాక్రమణలేగాక, యింకను మరికొన్ని దురాక్రమణలను గావించవలెనని చైనా ప్రభుత్వము ఉద్దేశించుచున్నట్లు యిందువలన ఋజువగుచున్నది. విశేషించి భూటాన్, సిక్కిం, కాశ్మీరు ప్రాంతాలలోని కొన్ని భాగాలను కబళించివేయవలెనని కమ్యూనిస్టు చైనా కుట్రలు పన్నుచున్నట్లు తెలియుచున్నది. కావున భారత ప్రభుత్వము అప్రమత్తతతో నుండి, యెటువంటి పరిస్థితినైనను యెదుర్కొనుటకు సర్వదా సంసిద్ధముగా నుండవలసియుండును. భారతదేశముతో చాల కాలము స్నేహముతో మెలగినట్లు నటించుచు, చైనా ప్రభుత్వము అకస్మాత్తుగా వెన్నులో బొడుచుటకు చేసిన ప్రయత్నము యీ నివేదికలో స్పష్టముగా తెలిసిపోయినది. దొంగతనముగా, అక్రమముగా చైనా స్వాధీనము గావించుకొనిన మన సరిహద్దు ప్రాంతాలపైన చైనాకు యెటువంటి హక్కు లేదని యీ నివేదిక సుస్థిరముగా విశదము గావించినది. చిత్రమేమనగా చైనావారు పూర్వము ప్రకటించిన పటములే భారతదేశము యొక్క వాదమునుబలపరచుచు, చైనా దురాక్రమణ చర్యలను నిరూపించుచున్నవి. ఈ సత్యము యీ నివేదికలో చక్కగా వివరింపబడినది. చరిత్ర, భూగోళము, పరంపరాగతమైన సాంప్రదాయము, ఒడంబడికలు, అంతర్జాతీయ న్యాయశాస్త్రము, చైనా దురాక్రమణను ఋజువుపరచుచు, భారతదేశముయొక్క న్యాయమైన హక్కులను స్పష్టీకరించుచున్నట్లు యీ నివేదికవలన వెల్లడియగుచున్నది. చైనా దురాక్రమణనుగూర్చి అసందిగ్ధముగా ఖండించుటకు వెనుకాడు భారత కమ్యూనిస్టులకు యీ నివేదిక జ్ఞానోదయము కలిగించునదిగా నున్నది. భారత కమ్యూనిస్టులు యిప్పటికైనను తమ తప్పును గుర్తించి సరియైన మార్గమును త్రొక్కుదురో లేదో చూడవలసియున్నది.

ఈ నివేదిక వలన మరికొన్ని విషయాలుగూడ వెల్లడియగుచున్నవి. సిక్కిం విదేశాంగ వ్యవహారాల బాధ్యత భారత ప్రభుత్వమే నని యు, భూటాన్‌కు సంబంధించిన సరిహద్దు సమస్యలనుగూర్చియు, రక్షణను గూర్చియు, టిబెటుతో భూటాన్ ప్రయోజనాలను గూర్చియు పర్యవేక్షించి, వ్యవహరించవలసిన బాధ్యత గూడ భారతప్రభుత్వానికే కలదనియు యిందువలన ఋజువగుచున్నది. టిబెటు స్వతంత్రదేశమనియు, దానిపైన చైనాకు యెటువంటి సార్వభౌమాధికారము లేదనిగూడ యీ నివేదిక వలన వెల్లడియగుచున్నది. ఈ విధముగా చైనా గావించిన అక్రమాలు, దురాక్రమణలు, దొంగచాటు వెనుక పోటులు, కపట నాటకాలు, మోసకృత్యములు, అసత్యవాదములు, పరదేశములోని ప్రాంతాలను అపహరించవలెనను దురుద్దేశాలు యీ నివేదిక వలన ప్రపంచానికి చక్కగా తెలియుచున్నవి. చైనా ప్రతినిధులు తమ అసంగతమైన వాదమును నిరూపించుటకు చేసిన కృషిలో పూర్తిగా విఫలురైనట్లు యీ నివేదిక నిరూపించుచున్నది. ఒక సంవత్సరము క్రిందటి వరకు భారత ప్రభుత్వము నిర్ణయించిన సరిహద్దు రేఖకే చైనా ప్రభుత్వముగూడ ఆమోదించిన సత్యము యీ నివేదిక మరొక పర్యాయము స్పష్టీకరించుచున్నది. ప్రాచీన కాలమునుండి యీ సరిహద్దు రేఖనే చైనా దేశము గౌరవించినది. గడచిన మూడు నూర్ల సంవత్సరాలలో జరిగిన ఒడంబడికలు, నిర్ణయాలు మక్‌మోహన్ రేఖయే ఉభయ దేశాలమధ్య నిశ్చితమైన సరిహద్దుగానున్న సత్యమును ఉద్ఘాటించుచున్నవి. ఈ విధముగా యీ నివేదిక ప్రకారము చైనా దురాక్రమణ స్పష్టముగా నిరూపించబడినది. ఈ దురాక్రమణను తొలగించుటకు భారత ప్రభుత్వము కంకణబద్ధమైయున్నది.

కస్తూరిబాస్మారకనిధి విరాళాల సేకరణ

ప్రజాహిత కార్యక్రమాలకు ప్రజలతోడ్పాటు సహకారం అవసరమని శ్రీమతి హేడా విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్ర 17

కస్తూరిబా గాంధీ 16వ వర్ధంత్యుత్సవ వేళలలో యీ నెల 22న కస్తూరిబా స్మారక నిధి విరాళాల సేకరణ కార్యక్రమం దేశవ్యాప్తంగా కొనసాగుతున్నదని తమకర్తి కొలది విరాళాలుయిచ్చి యీ బృహత్తర కార్యక్రమం జయప్రదమయ్యేందుకు తోడ్పడవలసిందని నిధిసంస్థ ప్రాంతీయ ప్రతినిధి శ్రీమతి జ్ఞానకు మారి హేడా జరిపిన పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆమె విజ్ఞప్తిలో ఇంకా యిలా పేర్కొన్నారు.

మనిషి ఒక్కంటికి 12 వందల రూపాయలు ఖర్చుపెట్టి వేలకొలది మహిళలను గ్రామ సేవికలుగా సంస్థ తయారు చేస్తున్నదని యీ శిక్షణ మరో రెండేండ్లు నిర్వహించవలసి వున్నదని, వందల కొలది కేంద్రాలు నెలకొల్పబడ్డాయని వీటికి సాలీనా రూ. 4 వేలు వ్యయమవుతున్నదని శ్రీమతి హేడా వివరించారు.

ఇంకా సంస్థయాజమాన్యాన కుష్ఠురోగ నివారణకు పునరావాస వసతులు మరియు తదితర మానవసేవ కార్యక్రమాలు గత 15 యేండ్లుగా నిర్వహించబడుతున్నాయి.

కేంద్ర నిధి సంస్థ సేకరించిన విరాళాల మొత్తంలో 75శాతం కేంద్రాలు నెలకొల్పి వాటిని నిర్వహించేందుకు శిక్షణ పథకాలకు యివ్వటం జరుగుతున్నది. 25 శాతం కేంద్ర సంస్థ నిర్వహణ ఖర్చులకు కేటాయించబడుచున్నది.

గాంధీస్మారక నిధి సంస్థ కొద్ది మొత్తాలను యీ సంస్థకు గ్రాంట్ల రూపంలో యిస్తుండేది. తర్వాత కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ రాష్ట్రాలకు స్థాయిలో యీ సంస్థ శాఖలకు గ్రాంట్లను మంజూరు చేస్తున్నది.

రాష్ట్రశాఖలు ప్రతి సంవత్సరము వాటిని నిర్వహణ ఖర్చులకొరకు కొద్ది శాతం విరాళాలను సేకరించటం జరుగుచున్నది.

హైదరాబాదు రాష్ట్రం 1944లో పెద్దగా విరాళం యివ్వలేకపోయింది. సంస్థకు యిక్కడి నుంచి రూ. 5వేలు (ఐ. జి.లో రూ. 42వేలు) మాత్రం సంస్థ విరాళం పొందగలిగింది. 1949 నుంచి మేము తలకు వెయ్యి రూపాయల ఖర్చుతో 22 మందికి గ్రామ సేవికల శిక్షణ యిప్పించగలిగాము. గ్రామసేవిక శిక్షణ కేంద్రాలకు సాలీనా నిర్వహణకు రెండు వేలఐదువందలనుండి మూడు వేల రూపాయల ఖర్చు అవుతున్నది. వీటితోపాటు ప్రసూతి కేంద్రాలు నడుపుటకు సంవత్సరానికి ఒక్కొక్కదానికింద 3 వేలఐదువందలరూపాయలునుంచి 4500వరకుఖర్చుఅవుతున్నది.

ఆదిలాబాదు, నల్గొండ, మెదక్, నిజామాబాదు, హైదరాబాదు, రాయచూర్, బీదర్ జిల్లాలలో 14 ప్రసూతి, గ్రామసేవికల శిక్షణలకు చెందిన కేంద్రాలు మరో రెండు సంచార కేంద్రాలు సంస్థ ఆధ్వర్యాన నడుస్తున్నవి.

మహిళలు అక్షరజ్ఞానంతోపాటు, తీరికవేళలలో స్వల్పంగా ఆర్జించుకొనే అవకాశాలను కల్పించేందుకు వీలుగా రెండు లఘువస్తు ఉత్పత్తి సంస్థలు హైదరాబాదులోను ఫక్రాబాద్‌లోను ఏర్పాటు చేయబడతాయి. ఈ పథకానికి సంబంధించిన శిక్షణకు కావలసిన సహాయం సమాజ వికాస సంక్షేమ సంస్థ మంజూరు చేసింది. ఈ పథకం క్రింద వయస్సు మీరిన స్త్రీలు విద్యావ్యాసాంగాలను తిరిగి ప్రారంభించి 8వ తరగతి ప్రవేశ పరీక్షలకు ప్రయివేటుగా చదివి హాజరవడానికి వీలుగా వారికి ఉచిత భోజనవసతి సౌకర్యాలు హైదరాబాదులో వచ్చే నెలనుంచి కేంద్రం నిర్వహించబడుతుంది.

అన్ని రాష్ట్రాలలోను సంస్థకు చెందిన వెనుకటి మూలధనం అంతా దాదాపు ఖర్చు అయిన కారణాన స్మారకనిధి సంస్థతాను ప్రారంభించిన కార్యక్రమాల నిర్వహణకు, ధనసహాయం కొరకు విరాళాలు సేకరించేందుకుప్రజల సర్థించ నిశ్చయించింది.

రాష్ట్రశాఖల ద్వారా సేకరించబడిన నిధి విరాళాల మొత్తము కస్తూరిబా గాంధి జాతీయ స్మారకనిధి సంస్థ అధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్‌కు అందచేయబడుతుందని శ్రీమతి హేడా విజ్ఞప్తిలో వెల్లడించారు.

నగరంలో పారిశుధ్య యేర్పాట్లుపై సభ్యుల సలహాలు

కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో

హైదరాబాదు, ఫిబ్ర 17

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు నిన్న జరిగిన సమావేశంలో 1961-62 సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చలు జరిపారు. సమావేశానికి డిప్యూటీ మేయర్ శ్రీ రాంరావు దొరే అధ్యక్షత వహించారు. చర్చలసందర్భంలో శ్రీ కె. ఆర్. అబ్బిష్ చేసిన ప్రసంగంలో నగరంలో పారిశుధ్యపు యేర్పాట్లు పెంచవలసిన అవసరమేర్పడినదన్నారు. ప్రస్తుతం భంగీవనివారు 850 మంది వున్నారని ఆ సంఖ్య బహుస్వల్పమని యెక్కువ మందిని దీనికై వినియోగించుకుమరికొంతమందిని నియమించాలని, యిప్పుడున్న 140 మంది మామూలుగా పనిచేయడానికి నియమితులు కాలేదన్నది పేర్కొన్నారాయన. ఇప్పుడు పురజనులు స్వంతంగా నియమించుకొన్న యీ పనిచేసే మనుష్యులకు అధికంగా వరుమానాలు చెల్లించుకోవటం తటస్థిస్తున్నదని శ్రీ అబ్బిష్ వివరించారు.

స్థానిక కార్పొరేషన్ అనుసరించిన పన్నుల విధింపు విధానం పట్ల ఆయన సంతృప్తిని తెలుపుతూ యితర ముఖ్య నగరాలలోని పన్నుల విధింపును పరిశీలిస్తే యిదే మెరుగుగా కనపడుతున్నదన్న అభిప్రాయాన్ని తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భద్రంద సప్తా మాట్లాడుతూ పాలక సంస్థచే పారిశుధ్యశాఖకు జనాభాలో నియమించిన నిబ్బంది 5 శాతం వరకే అవసరాలను తీర్చ కలిగిన స్థితిలో వున్నదన్నారు. శ్రీ కె. వి. నరసింహాచార్యులు (కాం) ముర్కికూడెములను బాగుచేసే కార్యక్రమం వెంటనే అమలు జరపాలని కోరారు. శ్రీమతులు కున్వర్ రాణి, ఏన్స్ఫతిమా ప్రభృతులు శిశుసంక్షేమ కేంద్రాలు, ప్రసూతి గృహాలు నిర్వహణ విషయంలో కార్పొరేషన్ యెక్కువ శ్రద్ధతీసుకొని అదనముగా మరికొన్నిటిని నెలకొల్పాలని సలహా యిచ్చారు. శ్రీ కె. వి. పండరినాథ్ (కాం) పురపాలక సంస్థ నిర్వహణలో సమన్వయ వైఖరి అధికారులు అనధికార్లమధ్య నెలకొల్పాలని సూచిస్తూ బడ్జెట్ ప్రతిపాదనలను సమర్థించారు.

సయ్యద్ అహ్మద్, మొహిన్ బేగ్ ప్రభృతులు తదితరులు ప్రసంగించటంతో సమావేశం మర్నాటికి వాయిదాపడింది.

దివ్యజ్ఞాన సమాజసభలు

భీమవరంలో

హైదరాబాద్, ఫిబ్ర 17

తెలుగుభాషమాట్లాడేప్రాంతాలకు చెందిన దివ్యజ్ఞాన సమాజశాఖల రాష్ట్రీయ వార్షిక సమావేశాలు యీ నెల 25, 26లలో సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు శ్రీ ఎన్. శ్రీరాం అధ్యక్షతన భీమవరం (పశ్చిమగోదావరిజిల్లా)లో జరుగుతాయి. విధాన పరిషత్సభ్యులు శ్రీ అడివిరామారావు సమావేశాలను ప్రారంభిస్తారు.

ప్రముఖ దివ్యజ్ఞాన సమాజికులు శ్రీ యం. మునుస్వామయ్య (నంద్యాల)కు యీసందర్భంలో సన్మానం జరుగుతుందని తెలుస్తున్నది.

అఖిలభారత పశు, కోళ్ళ ప్రదర్శనాలు

హైదరాబాదు, ఫిబ్ర 17

అఖిలభారత పశుప్రదర్శనం వచ్చే నెల 5 నుంచి 12 వరకు, అదేస్థాయిలో కోళ్ళ ప్రదర్శనం మార్చి 9 నుంచి 11 వరకు యిక్కడ ఎగ్జిబిషన్ గ్రౌండ్లలో నిర్వహించబడతాయి.

రాష్ట్రంలో ప్రజారోగ్య కార్యకలాపాలు

హైదరాబాదు, ఫిబ్ర 17

హైదరాబాదు జేగంపేటలోని పబ్లిక్ స్కూలులో 1960 డిసెంబరు 19 నుంచి 22 వ తేదీ వరకు అఖిలభారత మలేరియా, బోదవ్యాధుల వర్కర్ల వార్షిక సమావేశాలు జరిగాయి. దేశం నలుమూలల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, టి. సి. ఎం. వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులూ, జాతీయ మలేరియా నిర్మూలన, బోద వ్యాధి నివారణ కార్యక్రమాలకు సంబంధించిన సంస్థల ప్రతినిధులు కూడా వీటిలో పాల్గొన్నారు. 1960 లో జరిపిన కృషి, సాధించిన ఫలితాలను బట్టి దేశం మొత్తంలో పనిచేస్తున్న 890 జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమ యూనిట్లన్నింటిలోకీ, విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలోని యూనిటు ఉత్తమమైనదిగా నిర్ణయింపబడింది. ఈ సందర్భంలో దానికి ఒక షీల్డును బహూకరించారు. దేశం మొత్తం మీద మరో 10 యూనిట్లకు మెరిట్ సర్టిఫికేట్లు బహూకరించారు. ఈ సర్టిఫికేట్లు పొందిన వాటిలో కరీంనగరం యూనిటు కూడా ఒకటి.

1960 డిసెంబరులో రాష్ట్రంలో స్వల్పంగా కలరా సోకింది. ఈ నెలలో మొత్తం 25 మందికి కలరా తగిలి 18 మంది మరణించారు. ఈమాసంలో మశూచికం కలరా కంటే కొంచెం ఉధృతంగానే వ్యాపించింది. 190 మందికి యీ వ్యాధి రాగా వారిలో 54 మంది చనిపోయారు. పరిస్థితిని అదుపులో పెట్టడానికి ప్రజారోగ్య శాఖ సిబ్బంది తీవ్రంగా చర్యలు తీసుకుంటున్నది. ఈ నెలలో 14644 మందికి కలరా నిరోధక టీకాలు, 6094 మందికి ప్రాథమిక టీకాలు, 50, 622 మందికి రెండవ పర్యాయ టీకాలు వేయబడినవి. తుయ:-1960 అక్టోబరులో రెండవ పర్యాయ టీకాలు వేసే కార్యక్రమం అయిదు మండలాలలో చేపట్టబడింది. ఇప్పుడు ఈ పని చురుగ్గా కొనసాగుతున్నది.

ఈ నెలలో పరీక్షించబడి, బి.సి.జి. టీకాలు వేయబడిన వారి సంఖ్యా వివరాలు యీ విధంగా వున్నాయి.

ప్రారంభ పరీక్ష జరుపబడినవారు:- 285, 218 మంది. ముగింపు పరీక్ష జరపబడినవారు: 280, 598 మంది. టీకాలు వేయబడినవారు: 92, 610 మంది. పౌష్టికాహారం: ఈ నెలలో వరంగల్‌లోని ప్రాంతీయ పౌష్టికాహార ఆరోగ్యాధికారి, చల్పాయ్‌లో కొన్ని కుటుంబాల విషయంలో ఆహార సంబంధమైన పరిశీలనలు జరిపారు. జకారం, గోవిందరావుపేట, ఇంచెర్లలలో కూడా ఇట్టి పరిశీలనలు జరుపబడినవి.

ఈ నెలాఖరునాటికి రాష్ట్రంలో మొత్తం 164 గ్రామీణ కుటుంబ నియంత్రణ కేంద్రాలు, 44 పట్టణ కుటుంబ నియంత్రణ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ప్రపంచ విత్తనపు ధాన్యాల వార్షికోత్సవం

జూబిలీ హాలులో ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఫిబ్ర 17

ప్రపంచ (విత్తనపు) ధాన్యాల వార్షికోత్సవం దేశంతో పాటు యిక్కడ కూడా యీ నెల 18 న జరుగుతుంది. ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ వ్యవసాయ పనాలకు అవసరమయ్యే వివిధ రకాల విత్తనాలను ప్రచారంలోకి తీసుకువచ్చే సంకల్పంతో దీనిని జరుపుతున్నది. కేంద్ర ప్రభుత్వం యీ సంస్థలో సభ్యత్వం కలిగివున్నది. ఆ కారణాన యీ సంవత్సరం విత్తనాల వ్యాప్తి ఉద్యమంలో పాల్గొనుటకు నిశ్చయించింది. ఈ సందర్భంలో ఢిల్లీలో ఒక సంఘాన్ని నియమించి యీ వార్షికోత్సవాలను వాడవాడలా జరిపించ సంకల్పించింది, రాష్ట్రస్థాయిలో యిలాంటి సంస్థ నెలకొల్పబడింది. దీనిలో వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు, రైతులు సభ్యులుగా వున్నారు. ఈ సంఘానికి వ్యవసాయశాఖ డైరెక్టర్ అధ్యక్షులు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య యీ నెల 18 న జూబిలీహాలులో ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభిస్తారు.

సెంటుపాట్రిక్ స్కూలు హాలులో "పాండవోద్యోగ విజయములు" నాటకప్రదర్శనం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 19

శ్రీమాధవ పెద్ది వెంకట్రామయ్యగారి స్మృతి చిహ్నంగా వెలసిన శ్రీ వెంకట్రామా నాట్య సమితి యిటీవల శ్రీతిరుపతి కవులు రచించిన "పాండవోద్యోగ విజయములు" అను నాటకమును శ్రీమాధవ పెద్ది తిరుమలరావు దర్శకత్వమున ప్రదర్శించారు.

గతసంవత్సరం వ్యవసాయ శాఖ ఖర్చు రు. 245 లక్షలు

ఈసంవత్సరంకూడ అధికమొత్తం ఖర్చుచేయనున్నట్లు ఒక అధికారి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్ర 17

ద్వితీయ ప్రణాళికలో గత సం॥ము రు. 22.45 లక్షలు ప్రత్యేకించబడియుండగా కొన్ని అవసరాలను పూర్తిచేయుటకు రాష్ట్ర వ్యవసాయశాఖ రు.245 లక్షలు ఖర్చుపెట్టినదని నిన్న ఒక అధికారి తెలియజేశారు. అంటే ప్రత్యేకించబడిన మొత్తమున కంటె రు. 22.95 లక్షలు అధికంగా వెచ్చింపబడినవన్నమాట.

ద్వితీయప్రణాళికలో రు. 75 కోట్లు మాత్రమే వ్యవసాయ విభాగమునకు ప్రత్యేకింపబడి యుండెనని. తృతీయ ప్రణాళికలో యీ మొత్తము రు. 15 కోట్లకు పెంచబడుతుందనికూడ ఆయన తెలిపారు. వ్యవసాయరంగమునందు టార్గెట్ ప్రకారం అన్నిపనులు సంపూర్ణంగా నిర్వహింపబడినవట.

1960 డిసెంబర్ మాసాంతమునకు వ్యవసాయశాఖ రు. 90.84 లక్షలు ఖర్చుచేసింది. అంతకుక్రితం సంవత్సరము అదేశాలమునకు రు. 75.17 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టబడింది ఇంతవరకు చేయబడినఖర్చు క్రితం సం॥ ఖర్చుకన్నా మొదటి మాసాల్లో రు. 15.17లక్షలు అధికం. తుదిమూడు మాసాలందు 1959-60లో రు. 89.62 లక్షలు ఖర్చుచేయబడింది. ఈమొత్తము నందలి అధికభాగము వ్యవసాయదారులు ట్రాక్టర్లు, సూపెఇంజన్లు, ప్రాంట్ ప్రొటెక్టర్ పరికరాలు కొనుటకు, ఫలాలనభివృద్ధి చేయుటకు గ్రాంట్లరూపంలో యివ్వబడినది. ఫలాలఅభివృద్ధికై డిసెంబర్‌లోనే ఋణాలివ్వబడతాయి. భూసార పరిరక్షణక్రింద డిసెంబర్, జూన్ మాసాల మధ్యనే, పంటలుండని సమయాన రైతులకు సహాయంచేయబడుతుంది. కనుకనే యీసంవత్సరముకూడ తుది మూడుమాసాలలో అంతఖర్చు చేయబడుతుందని ఆశించవచ్చని ఆఅధికారి అన్నారు. ఈవిధంగా యీసంవత్సరం మొత్తంఖర్చు రు. 179.96 లక్షలు కాగలదు.

ఈ అంచనా మొత్తము రు 130 లక్షలు కాక బుల్‌డోజర్లఖరీదుచేయుటకు, పైపుబావుల పరికరాలకు, తదితర విషయాలకు ప్రభుత్వం ఇంతవరకే రు 54.57 లక్షలు వెచ్చించనిర్ణయించింది. 80 ట్రాక్టర్లను, గేదెర్లను మొదలగువాటిని సంఘరా చేయుటకు వామింగ్టన్ నందలిభారతసరఫరాసంఘమునకు అప్పుడే ఆర్డరు యివ్వబడినది. వీటికై రు. 80.21 లక్షలు త్వరలోనే సరిచేయబడునట.

పి డబ్ల్యు. డి. శాఖ నుంచి వ్యవసాయ శాఖకు బోరింగు యంత్రములు మార్చబడినవి. వీటికై రు. 6.56లక్షలు వ్యవసాయ శాఖ పి డబ్ల్యు డి. శాఖకు చెల్లించాలి. ఈమొత్తమే కాక సబ్సిడీ విభాగం క్రింద రు. 2.66 లక్షలుమేలు రకం విత్తనాలుపంచుటకు ఆమొత్తాన్ని సరిచేయాల్సి ఉంది.

కీటకాలను, పైరు జాడ్యాలనరికట్టుట, నూతన బావులను తవ్వి, పాతబావులను మరమ్మతుచేయించుట మొదలగు వాటికి రు. 15.89 లక్షల అధిక వ్యయాన్నిచేయు ప్రతిపాదనలు పరిశీలనలో యున్నవి. ఈ మధ్యనే పొందిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 1961 జనవరి - ఫిబ్రవరి మాసాలకు పంచాయత్ సమితులకు సహాయగ్రాంటు క్రింద దాదాపు రు. 14 లక్షలు మాంజూరవలని ఉంది. ఈ పరిస్థితులలో 1960-61 ఖర్చు 245 లక్షలకు పెరుగు సూచనలున్నవి. క్రితము సంవత్సరం ఖర్చు రు. 165 లక్షలు మాత్రమే. ప్రస్తుత సంవత్సరములో ప్రజాళికా కార్యక్రమాలను వ్యవసాయ శాఖ సంపూర్ణముగా నిర్వహించిందని, ఇంతకు క్రితం యే సంవత్సరం కూడ యిట్టి అభివృద్ధి సాధించబడలేదని, తృతీయ ప్రణాళికా కాలంలో వ్యవసాయమునకు ద్వితీయ ప్రణాళికలోకన్నా దాదాపు రెట్టింపుమొత్తం ప్రత్యేకించబడనున్నందు వ్యవసాయ శాఖ హెచ్చు బాధ్యతలను స్వీకరించుటకు సంసిద్ధంగాయున్నదని ఆఅధికారి చెప్పారు.

చేవెళ్ళ గ్రామంలో పశుప్రదర్శనం

హైదరాబాద్ కలెక్టర్ చే బహుమతి ప్రదానం

హైదరాబాద్, ఫిబ్రవరి 17

చేవెళ్ళ గ్రామంలో మొన్న జరిగిన ఎగ్జిబిషన్‌లో 5 వందలు పశుగణము వందలకొద్దు ఉంచబడ్డాయి. దీనిని స్థానిక పంచాయతీ సమితి ఏర్పాటు చేసింది.

జిల్లా పశువైద్య శాఖాధికారి డా॥ అహమ్మదుద్దీన్ ప్రభృతులు ఎగ్జిబిషన్‌లో వుంచిన పశుగణం, పశులలో ఉత్తమమైనవాటిని ఎన్నికచేయటంలో న్యాయమూర్తులుగా వ్యవహరించారు. హైదరాబాద్ కలెక్టర్ శ్రీ కె వాసుదేవరావు ఎన్నికచేసి గెలుపొందినవాటికి బహుమతులిస్తూ చేసిన ప్రసంగములో రైతులు ఆహార ధాన్యాల నుత్పత్తిని అధికం చేయాలని సలహా యిచ్చారు.

సమితి అధ్యక్షులు శ్రీ పి కిష

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సుప్రసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరువొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవములో నిరాశ చెందిన వేలకొలది యువకులకుజీవించడానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

అమ్మకమునకు

మంచిస్థితిలోవుండి నడచుచున్న 1949 మోడల్ బైక్ సెడెన్ అమ్మకమునకు గలదు.

వివరములకు:

మెర్సు పాట్నీ & కంపెనీ
ప్రయివేట్ లిమిటెడ్
87, సరోజినీదేవిరోడ్,
సికింద్రాబాదు.

దివాన్ దేవిడివద్ద వేలం

19-2-61 ఆదివారము ఉ॥ 10-00 గం॥

పంపులతో 30 & 10 H. P. 3 పీటర్ డీసెల్ ఇంజనులు పంపులతో విత్తో, డగుల్స్ పెట్రోల్ ఇంజనులు 2, ఒక హన్స్ సెంట్రిఫిగల్ పంప్, డీసెల్ ఇంజనుతో 5 KW డీసెల్ జనరేటింగ్ సెట్ రెండు వించస్ 2 టన్నుల శక్తిగలవి. హైద్రాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సంబంధించిన పెద్ద మొత్తములోగల కొయ్య, ఐరన్ సామగ్రి రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, జింక్ షీట్లు, ఇనుప కమ్ములు, గడ్డర్లు, నిర్మాణపు ఇతర సామగ్రి, పోలీసు క్వార్టర్లకు సంబంధించినవి. ఫర్నీచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు. గృహాలంకరణ వస్తువులు.

ఫిబ్రవరి 18 వ తేదీ తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్, ఫోన్: 5111.

12వ సంయుక్త వారము!
ఎస్. ఎ. టి. వారి
సీతారామ కళ్యాణమ్
(తెలుగు)
కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
3 ఆటలు: 2-00, 5-45, 9-30.
మరియు
రాజరాజేశ్వరి- వరంగల్
సుందర్ - ఖమ్మం
అశోక్ - నిజామాబాద్
ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

8 వ సంయుక్త వారము
ఆర్. ఆర్. పిక్చర్స్:
ఇంటికి దీపం ఇల్లాలే
(తెలుగు)
శా॥ ఎన్. టి. రామారావు,
బి. సరోజ, జగ్గయ్య,
ఇ. వి. సరోజ, రేలంగి, గిరిజ.
సాగర్ అజంతా
హైద్రాబాద్ సికింద్రాబాద్
3 ఆటలు: 2-15, 6-00, 9-30.
రామా-వరంగల్
(Trupix) —విజయ విడుదల.

12 వ సంయుక్త వారము
ఎ. వి. ఎమ్స్
బింద్యా
ప్రభాత్
హైద్రాబాద్
అలంకార్
సికింద్రాబాద్
3 ఆటలు: 2-45, 6-15, 9-30
—కర్నాటక్ ఫిలిమ్స్ విడుదల.
[Bahar.]

నేడే చూడండి!
రాజ్యం పిక్చర్సు:
దాసి
(కొత్తకాపి)
శా: ఎన్.టి. రామారావు, లక్ష్మీ రాజ్యం, ఎస్.వి.రంగారావు, రేలంగి, శివరావు. సూర్యకాంతం.
మినర్వా -సికింద్రాబాదు.
ఆటలు: 2-15 6-0 . 9-30 గం॥
—ఉదయశ్రీ విడుదల.
(Nima)

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రభాత్ ఫిలిమ్స్:
ఏక్ ఫూల్ - చార్ కాంటే

శా॥ సునీల్ దత్, వహీదా రెహమాన్, ధుమల్; డేవిడ్, జానీవాకర్.
సంగీతం: శంకర్ జైకిషన్.
లిబర్టి బషీర్ బాగ్ — ప్రకాష్ మంగళ్ హాట్. — ప్యారడైజ్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
ఆటల సమయములలో ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
(Nima) —శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం ఫిబ్రవరి 19

416.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 "అమర వాణి", 7-30 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్కెట్ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీత్, 8-40 పిల్లలపాటలు, 9-00 "బచ్పోం కేలియే," 9.30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాంతీయ సుగమ్‌సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 "నగర వాణి," 7-00 తె-వా, 7-15 "కన్నడ లోతలకు, 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 ఆంధ్రోని మాత్యూస్: వయొలిన్, 8-45 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ప్రస్తుత విషయాలు, 9-45 ఆంధ్రోని మాత్యూస్: వయొలిన్, 10-00 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు -బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 బి. పి. వెంకటేశన్, 9-30 ప్రసార సమాప్తి.

30.86మీ(9720 కిలోసై)

మ॥ 2-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 శాస్త్రీయ సంగీతం, 2-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బి. పి. వెంకటేశన్, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 విశ్వవిద్యాలయ పరిపాలన(ప్రసంగం), 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 అమర వాణి, 7-30 త్యాగరాజ కృతిసమ్మానం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాల వెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వాళం వనజాగుప్త, 1.00 అలీ అక్బర్ ఖాన్, 1-30 ఆర్. బాలసరస్వతీ దేవి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 రాధ పెళ్ళి (నాటిక). 4 20 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6 15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 ఉభయకుశలోపరి, 7-45 లలిత్ సంగీతం, 8-00 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ. 9 00 ఆం-వా, 9-15 లలిత సంగీతం, 9-30 ప్రస్తుత విషయాలు (ఢిల్లీనుండి రిలే), 9-45 ఆకాశవాణి వాద్య బృందం, 10-00 వాళం వనజాగుప్త, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

కస్తూరిబా గాంధి స్మారకనిధి సంస్థ

1961-62 నకు రు. 18,84,000 బడ్జెట్ ఆమోదం

ఇందోర్, ఫిబ్రవరి 17

ఈమధ్య కస్తూరిబాగాంధి జాతీయ స్మారకనిధి సంస్థ బొంబాయిలో సమావేశమైనపుడు, 1961-62 సంవత్సరమునకు రు. 18,84,000 బడ్జెట్‌ను ఆమోదించింది. గత 16 సంవత్సరాలలో ఈ ధర్మనిధి సాధించిన కార్యాలను పరిశీలించుటకు డా॥ శ్రీమతి సౌందరం రామచంద్రన్ (తమిల్నాడు గాంధీ గ్రాం డైరెక్టరు) అధ్యక్షతన 9 గురు సభ్యుల సంఘమును యిదే సమావేశములో యేర్పాటు చేయబడినట్లు నిధి కార్యాలయ కార్యదర్శి శ్రీ శ్యాంలాల్ తెలియజేశారు అఖిల భారత కస్తూరిబా, గాంధి స్మారకనిధి గ్రామసేవికల, కార్యకర్తల సదస్సును అక్టోబరు 2 నుండి 6 వరకు ఇందోర్ సమీపమందు కస్తూరిబా గ్రాంలో నిర్వహించుటకు కూడ నిర్ణయింపబడింది. యీ సదస్సు నారంభించుటకు రాష్ట్రపతిని కోరుతూరాట కస్తూరిబావర్ధంతి దినము, ఫిబ్రవరి 23 నుండి నిధి సేకరణ ఉద్యమమును ఆరంభించుటకు ఒక నిర్ణయము చేశారు.

గ్రామ ప్రాంతములందు స్త్రీలు, పిల్లల సంక్షేమమునకు(స్త్రీలశిక్షణతో సహా) 7 సంస్థ నిధి నుండి యింతవరకు రు 1 80,00,000 ఖర్చు చేయబడినవి.

మలేరియా నిర్మూలనకు ప్రపంచ ఆరోగ్యసంస్థ బడ్జెటులో కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

మలేరియా నిర్మూలన కార్యక్రమమునకు ప్రపంచ ఆరోగ్యసంస్థ బడ్జెటులో 1964 నుండి అర్థికసహాయము అందెలవారీగా చేర్చుటకు ప్రపంచ ఆరోగ్యసంస్థ స్థిరీకరి సమావేశములో నిన్న నిర్ణయించబడినది.

పోలీస్ ఉద్యోగుల సస్పెన్షన్

నిజామాబాద్, ఫిబ్ర 17

నిజామాబాదు సరిహద్దుప్రాంతమందు యున్న కందకర్తివద్ద నున్న పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ మరియు హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్లు తెలుస్తున్నది.

కార్మికశాఖ అంతర్ ఫ్యాక్టరీ ఫుట్‌బాల్ క్రీడాపోటీలు అజామాబాదులోని కార్మిక సంక్షేమ కేంద్రానికి చెందిన మైదానములో నేడు జరుగుతాయి. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి పోటీలందు గెలుపొందిన వారికి బహుమతి ప్రదానము చేస్తారు.

రాష్ట్రంలో నూరు విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలు

రాష్ట్ర వ్యవసాయశాఖాధికారి వెల్లడి

హైద్రాబాదు, ఫిబ్ర 17

రాష్ట్ర వ్యవసాయశాఖజాయింట్ డైరెక్టర్ శ్రీ టి. వెంకట్రామారెడ్డి నిన్న విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యీ సందర్భంలో పెద్ద సీడ్ ఫారములు ఏర్పాటు చేయనిశ్చయించిందని అని వంద ఎకరాల విస్తీర్ణం కలిగివుంటాయని యిక్కడ తయారయ్యే మంచి విత్తనాలు రైతులకు వరవరా చేయబడతాయని వెల్లడించారు: ప్రతి సంవత్సరము యికముందు రైతులు కనీసం నాట్ల సమయంలో 5వ వంతు భాగం కొత్త రకం విత్తనాలు వాడవచ్చునని ఆయన అన్నారు.

ప్రస్తుతం దాదాపు 444 సీడ్ ఫారములు రాష్ట్రంలోవున్నాయని, అంటే ప్రతిబ్లాకుకు ఒక్కొటి చొప్పున వున్నదని విస్తృత స్థాయిలోవుండే కొత్త ఫారంలు వంద మాత్రం నెలకొల్పబడతాయని శ్రీ టి. వి రెడ్డి వివరించారు

రైతులకు కొత్త విత్తనాలను సరఫరా చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం వివిధ స్థాయిలలో రాష్ట్రాలకు సహకరించేస్తుందని ఆయన పేర్కొంటూ సీజన్‌లో అడ్వాన్సుగా సరఫరాచేసేందుకు ఎరువులు నిల్వచేసే ఆలోచన కలదని ఆయనన్నారు

ఈ సందర్భంలో అవసరమయ్యే ఎరువుల నిల్వల విషయంలో 44శాతం రాష్ట్రములకు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తూ ప్రత్యేక అవసరాల నిమిత్తం అదనముగా కేటాయింపులు చేయబడతాయని రాష్ట్రాలకు హామీ యిచ్చిందని రాష్ట్ర వ్యవసాయశాఖాధికారి ప్రకటించారు.

వివిధ దృక్పథాల్లో ఆచార్య రంగా

తెనాలిలో గ్రంథావిష్కరణ

తెనాలి, ఫిబ్రవరి 17

"భారత రాజకీయ రంగములో నిస్వార్థతతో కృషిచేసే కొద్ది మంది వ్యక్తులలో ఆచార్యరంగా ఒకరు. తన పరమావధిగా పెట్టుకున్న జీవితాశయాలను ఎన్ని అడ్డంకులువచ్చినా ఎదుర్కొని రాజకీయ రంగంలో నిలబడి బ్రతకగలిగిన వ్యక్తి ఆచార్యరంగా" అని ఫిబ్రవరి 7 వ తేదీన తెనాలిసత్యనారాయణ టాకీసులో కిసాన్ పబ్లికేషన్సు, బుర్రిపాలెంవారు ప్రచురించిన "ఆచార్య రంగా-వివిధ దృక్పథాలలో" అనే గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ రేపల్లె తాలూకా స్వతంత్రపార్టీ అధ్యక్షులు డాక్టరు యన్.వి. కృష్ణారావు అన్నారు.

సభకు తాలూకా అన్నిప్రాంతములనుండి వందలాది రైతులు అరుదెంచారు. కిసాన్ పబ్లికేషన్సు తరపున శ్రీ నర్రావుల సుబ్బారావు సభికులకు స్వాగతం చెప్పారు.

సభకు ప్రముఖ న్యాయవాది శ్రీ యడ్లపాటి వెంకట్రావుగారు అధ్యక్షత వహించారు. ఆచార్యరంగాగారికి ప్రథమ పుస్తక బహూకరణ జరిగింది. గ్రంథం శ్రీ నర్రావుల అంజయ్య, శ్రీమతి రాజలక్ష్మి దంపతులకు శ్రీ సుబ్బారావు అంకితమిచ్చారు.

శ్రీ వెంకట్రావు అధ్యక్షోపన్యాసం యిస్తూ చెదురుచెదురుగావున్న వాటి నిపర్కిస్తూ ఒక గ్రంథాన్ని తయారు చేసిన మాలిశారచయిత కిసాన్ శ్రీగారిని అభినందించారు. రైతాంగ రక్షణ, రైతుశ్రేయస్సేధ్యేయంగా గారి ప్రధాన ఆశయాలని, ఈ ఆశయాల కొరకు ఆయన గత 40 సంవత్సరములనుండి అవిరళ కృషి చేస్తున్నారని అన్నారు.

తర్వాత శ్రీయుతులు వసువులేటి కోటేశ్వరరావు, జెట్టి పాండు రంగారావు, కె. రోశయ్య, గోలి శేషయ్య గార్లు ప్రసంగించారు.

ఆచార్య రంగా, కార్యక్రమానికి హాజరైనారు. ఆయన యీ సందర్భంలో చేసిన ప్రసంగంలో తమరాజకీయ జీవితంలో పొందిన అనుభవాలను వివరించి దేశసేవ చేయడానికి ప్రతి ఒక్కరు దీక్షవూనాలని ఉద్బోధించారు. కిసాన్ శ్రీ వందన సమర్పణతో సభముగిసింది

రమణాయపాలెం పంపింగ్ స్కీంకు ప్రభుత్వం డబ్బు కేటాయింపు

హైద్రాబాదు, ఫిబ్ర 17

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలోని నరసాయపాలెం కొత్తపాలెం, రమణాయపాలెం తదితర గ్రామాలకు చెందిన మెట్ట (గరువు) భూములకు నీటి వసరులు కల్పించేదుకు పిలుగారామన్నపాలెం పంపింగ్ స్కీంకు రూ. 3, 18,270 లు వ్యయమయ్యే అంచనాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ స్కీం యీ సంవత్సరం అమలు పరుచుటలో అయ్యే అన్ని ఖర్చుల నిమిత్తం రూ. 3, 61, 600 లు కూడ మంజూరు చేసిన మొత్తంలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

నిర్మాణాత్మకమైనకృషిని అధికారులు చేయాలి

ఖమ్మంజిల్లా పరిషత్‌గోష్ఠిలో అభివృద్ధిశాఖకమీషనర్ ఉద్బోధ

ఖమ్మం, ఫిబ్ర 17

జిల్లాపరిషత్‌కుచెందిన జిల్లాస్థాయి గోష్ఠి సమావేశాన్ని రాష్ట్రప్రణాళికలు, స్థానికసంస్థల శాఖలకు చెందిన ఎక్స్-అఫీషియో డిప్యూటీ సెక్రటరీ అభివృద్ధిశాఖ కమీషనర్ శ్రీ వి. వి. రత్నం ప్రారంభించారు ఆయన తన పర్యటనంలో ఖమ్మం జిల్లాపరిషత్తు నిర్వహించిన కృషిని అభినందించారు. ఉపన్యాసాలవల్ల, హడావుడి వల్ల ప్రయోజనంలేదని అధికారులు నిర్మాణాత్మకమైన పద్ధతులలో కృషిచేయాలని కమీషనర్ సలహాయిస్తూ యిది ప్రభుత్వసుస్థిరతకు, గ్రామాభివృద్ధికి పునాదికాగలదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ బలగం వెంకట్రావు అతిథులకు స్వాగతంచెప్పి జిల్లాపరిషత్తు సాధించిన అభివృద్ధిని పేర్కొన్నారు. ఈ జిల్లా వెనుకబడ్డ ప్రాంతమని, ఆకారణముగా ధనరూపేణ కూరే ఆదాయాలులేవని దానివల్ల ప్రణాళిక లక్ష్యాలను సాధించటంలో యిబ్బందులు నెదుర్కొనటం తటస్థిస్తున్నదనిఆయనఅన్నారు. పరిషత్ కార్యదర్శి శ్రీ యం.వి సుబ్బారావుప్రారంభంలో నివేదికఅందజేశారు కలెక్టర్ శ్రీ వి. ఎస్. జయసింహా జిల్లాలో జరిగిన ప్రణాళికల అభివృద్ధినిగురించి సంక్షిప్తంగా చెప్పారు. సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు తమజట్లుగా విడిపోయి ఎజెండాలో పేర్కొన్న వివిధ అంశాలపై చర్చలు జరిపారు.

గోష్ఠిజరిగిన మూడు రోజులూ బ్లాక్‌అభివృద్ధి సాంస్కృతిక పోటీలు, ఎగ్జిబిషన్ నిర్వహించబడినవి. జిల్లాజట్టీనిలోపాల్గొని గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చేశారు.

సహకారసుగర్ ఫ్యాక్టరీ

నవీపేటలోనే నెలకొల్పాలని అభ్యర్థన

నిజామాబాదు, ఫిబ్ర 17

జానకంపేటలో సహకారపద్ధతులపై చక్కెరమిల్లునుయేర్పాటుచేయుటకు తీసుకొన్న నిర్ణయం యిటీవల నవీపేటలో జరిగినఒకసభలో పలువురి విమర్శకు గురిఅయింది.

సభకు బోధన్ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు, సహకార షుగర్ ఫ్యాక్టరీ కార్యదర్శి శ్రీ కె. వి. రెడ్డి అధ్యక్షత వహించారు. సభలోప్రసంగించినవారు నవీపేటకు చెందిన ప్రజలు యీ పంచదార ఉత్పత్తిసంస్థ నెలకొల్పుటకు అవసరమైన మూలధనాన్ని ఉదారంగా విరాళాలు యివ్వటమేకాక సీజన్‌లో నిజాంషుగర్ ఫ్యాక్టరికి 30వేలటన్నుల చెరుకును సరఫరాచేయటం జరుగుతోందని పేర్కొన్నారు. నవీపేటలోనే కొత్తగా నెలకొల్పదలచిన చక్కెర ఉత్పత్తి సంస్థను యేర్పాటుచేయాలని వారు కోరారు. ఈసందర్భంలో ప్రభుత్వంవద్దకురాయబారంపంపి నవీపేటలోనే కొత్తసంస్థను నెలకొల్పేందుకు కృషిచేయాలని సభలో నిర్ణయం చేయబడింది.

ప్రజాపార్టీ రాష్ట్ర కార్యవర్గం

శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షులుగా ఎన్నిక

కాకినాడ, ఫిబ్ర 17

కాకినాడలో యీనెల 5న జరిగిన ఆంధ్ర ప్రజాపార్టీ సమావేశంలో యీ కింది వారు నూతన కార్యవర్గానికి ఎన్నికైనారు:

అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ పైడా వెంకట నారాయణ, ప్రధాన సహాయకార్యదర్శులు శ్రీయుతులు డా॥ ఎ. బి నాగేశ్వరరావు, డా॥ ప్రకాశచంద్ర శతపతి, మద్దూరి కామేశ్వరరావు, భవాని ప్రసాద్, కోటమెకటరంగం ప్రభృతులుకార్యాలయ కార్యదర్శిగా శ్రీ పెద్దాడ పాపారావు నియమితులయ్యారు.

కార్యవర్గసభ్యులుగా 28గురినినియమిస్తూ యింకా యితరులను చేర్చుకొనుటకు అధ్యక్షునికి అధికారమిస్తూ సమావేశములో తీర్మానంచేయబడింది

రాష్ట్రస్థాయిలో హెడ్మాస్టర్లు-అధికార్ల గోష్ఠి

హైద్రాబాదు, ఫిబ్ర 17

ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖాధికారుల గోష్ఠి రాష్ట్రస్థాయిలో యీనెల 23నుంచి వచ్చేనెల 2వరకు వరంగల్‌లో జరుగుతుందని తెలుస్తున్నది. ఈగోష్ఠి చర్చలలో పాల్గొనుటకు రాష్ట్ర విద్యాశాఖాధికారి 60 మందిని పేర్కొన్నట్లున్నూ, వారిలో అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉన్నట్లూ తెల్పబడుచున్నది.

సికింద్రాబాదు గరల్ గైడ్ కుమారి దీనకుమారి వ్రాసిన తెలుగు వ్యాసాన్ని ఈనెల 22వ తేదీ మధ్యాహ్నము ఆలిండియా రేడియో హైదరాబాదు-బి నుంచి ప్రసారము చేయబడుతుంది.

గ్రామవార్తలు

అఖిలభారత అష్టమచేనేత సప్తాహము

చండూరు, ఫిబ్రవరి 17

అఖిలభారత అష్టమ చేనేత సప్తాహము చండూరు చేనేత సహకార సంఘ పక్షమున 5-2-61న స్థానిక విక్రయశాలలో ప్రారంభించబడి తదనంతరం 12-2-61 వరకు కారులో దూరదర్శన యంత్రము సమకూర్చి సంఘ విక్రయశాలలగు హైద్రాబాదు జిల్లా నందివనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా, నాగర్ కర్నూల్, జడ్‌చర్ల ప్రాంతాలలో (60 గ్రామాలు పర్యటిస్తూ చేనేత వస్త్రములనే వాడాలని చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని ప్రజలకుబోధిస్తూ విరివిగా ప్రచారము గావించబడినది. యీ సప్తాహ సందర్భములో స్థానిక మరియు స్థానికేతర విక్రయశాలలు కలిసి దాదాపు 25వేల రూపాయల విలువగల వస్త్రములు విక్రయించబడినవి.

మిట్టదొడ్డి గ్రామములో విద్యుద్దీప ప్రారంభోత్సవము

మిట్టదొడ్డి, ఫిబ్రవరి 17

12వ తేదీన మిట్టదొడ్డి గ్రామంలో విద్యుద్దీప, పారంభోత్సవము జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్తు అధ్యక్షులు ఆర్. నారసింహారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుత పి. వి రాజేశ్వరరావు ఎం.ఎల్. ఏ ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచరు కాంగ్రెసుపార్టీ కార్యదర్శి గారిచే విద్యుద్దీప ప్రారంభోత్సవము చేయించబడినది

శ్రీ నారసింహారెడ్డిగారు సాయంత్రము మహాత్మాగాంధి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భముగా శ్రీయుత పి. వి. రాజేశ్వరరావుగారు మాట్లాడుచు ప్రజలు ఒకరి కొకరు సహకరించి పనిచేయుటకై గ్రామ పంచాయతీనుండి జరుగుచున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలుపవలెనన్నారు. విద్యుచ్ఛక్తివలన కలుగు లాభముల వివరించారు.

సభాధ్యక్షులగు ఆర్. నారసింహారెడ్డిగారు గ్రామపంచాయతులు,సమితి బ్లాకులు జిల్లాపరిషత్తుల అధికారములను వివరించుచు గ్రామాభివృద్ధి గురించి జరుపబడు కార్యక్రమములో ప్రజలు సంపూర్ణ సహకార మీయవలయునని బోధించారు.

జి. రామచంద్రయ్య పంచాయతీ అధ్యక్షులు కృతజ్ఞతాభివందనముల నర్పించారు.

బిక్కనూరులో చేనేత సహకార సంఘ స్థాపన

బిక్కనూరు, ఫిబ్ర 17

ఈ నెల 9 వ తేదీ సాయంత్రము 4 గంటలకు సంఘ ఆవరణమందు శ్రీ మహ్మద్ యాఖూబ్ సబ్‌రిజిస్ట్రార్ పారిశ్రామికశాఖ జిల్లా నిజామాబాద్ చేరుండా వందనము జరుపబడినది. తర్వాత సంఘాధ్యక్షులగు శ్రీ కుర్రి బాల్ లింగం చే సంఘప్రారంభోత్సవము జరుపబడినది. శ్రీ మహమ్మద్ యాఖూబ్ సబ్‌రిజిస్ట్రార్ మాట్లాడుతూ ప్రభుత్వము చేనేత పరిశ్రమకు సహకార సంఘాలకు, కుటీర పరిశ్రమలకు చేసిన సహాయము విపులముగా చెప్పుచు సంఘ పనులు సక్రమముగా నడుపవలయునని చెప్పిరి. తర్వాత సంఘాధ్యక్షులగు శ్రీ కుర్రి బాల్ లింగం మాట్లాడుతు ఈ సంఘమునకు ప్రభుత్వము చేసిన సహాయము మరియు ఈ 8 వ అఖిలభారత చేనేత సప్తాహములో 10 నయాపైసల సబ్సిడి యివ్వగలదని చెప్పుచు ప్రజలు అందరు చేనేత గుడ్డలనేకొని చేనేత పరిశ్రమను శాశ్వతముగా రక్షించవలెనని కోరిరి. తర్వాత శ్రీ డి. నారాయణ రెడ్డి శ్రీ యస్. నాగభూషణముగార్లు మాట్లాడుతు ప్రభుత్వము చేసిన ధన సహాయముతో అధిక ఉత్పత్తి చేస్తూ నవీన పద్ధతితో చేనేత గుడ్డలు తయారుచేసి ప్రజలకు అందుబాటు చేయవలయునని తెలిపిరి. తరువాత సంఘ కార్యదర్శియగు శ్రీ గూడూరి బుచ్చి నర్సింహులు ధన్యవాదములు తెలిపిరి. సాయంత్రము 6 గంటలకు సభముగిసెను.

ఆలేరులో యూత్ క్లబ్

నల్లగొండ, ఫిబ్రవరి 17

ఆలేరు పంచాయతీ సమితికి చెందిన యూత్ క్లబ్‌ను వ్యవసాయంలో అభ్యుదయ పంథాననుసరించిన శ్రీ పి. పద్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సంస్థ 52 మంది సభ్యులతో ప్రారంభించబడింది. ఇది యువజన అభ్యుదయాన్ని జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని కృషిచేస్తుంది. సాంఘిక విద్య కార్యకర్త శ్రీ పి. చెన్నకృష్ణారెడ్డి క్లబ్ లయొక్క విశిష్టతను చెప్పారు.

27వ తేదీ ఉదయము 10-15 లకు వరల్డ్ ఫ్రీ గైడ్ లేడీ బడెన్ పవెల్ స్కౌట్ గైడ్లకు రేడియో ద్వారా చేసిన వీడ్కోలు ప్రసంగము అదే సాయంత్రము హైద్రాబాదు కేంద్రమునుంచి ప్రసారము చేయబడుతుంది.

వైద్యుల సమావేశం

నిజామాబాద్, ఫిబ్ర 17

నిజామాబాదులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశం ఫిబ్రవరి 18వ తేదీన జిల్లా వైద్యాధికారి శ్రీ గులాంనబీ అధ్యక్షతన సివిల్ ఆస్పత్రిలో జరిగినది.

సమావేశములో డా॥ రజాక్ పిల్లల మెదడు కేసు గురించి డా॥ గులాంనబీ క్యాన్సరురోగము గురించి ఉపన్యసించిరి. కార్యదర్శి వందనములు సమర్పణ చేశారు. డా॥ సయ్యద్ రాత్రి విందు చేశారు.

నేడే తనిఖీ

మదీనాబిల్డింగ్ లో పలగల మదీనాఆక్షన్ హాలులో రేపు వేలం జరుగును. మంచిఫర్నిచర్, క్రాకరీ, కట్లరీ, టింక్ షీట్లు, రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు మరియు గృహాలంకరణ వస్తువులు గలవు.

మహమ్మద్ మహబూబ్,
గవర్నమెంట్ & పబ్లిక్ ఆక్షనీర్స్

రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘము

ఆంధ్రప్రదేశ్

10-2-2, ఎ. సి. గార్డ్సు, హైద్రాబాద్-4 (ద)

స్వచ్ఛంద సంక్షేమ సంస్థలకు ధన సహాయం

ఈ క్రింద పేర్కొనబడిన సంక్షేమ కార్యక్రమములు నిర్వహించు స్వచ్ఛంద సంస్థలు ధన సహాయమునకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చును:- (1) స్త్రీలు, (2) పిల్లలు, (3) వికలాంగులు, (4) బైళ్ళనుండి, తదితర శరణాలయములనుండి విడుదలైనవారు, (5) ముదురులు, అశక్తులు (6) కుష్ఠు, క్షయవ్యాధినుండి విముక్తులు, (7) ఆస్పత్రులలోనున్న రోగులు.

I. దరఖాస్తు చేయుసంస్థ యీ క్రింది నిబంధనల కనుగుణముగా నుండవలెను:

(1) రిజిష్టరు అయుండవలయును. లేదేని ఏదేని రిజిష్టర్డు సంస్థ యొక్క శాఖ యైయుండవలెను.

(2) నిబంధనావళి, దాని ప్రకారము ఏర్పరుపబడిన కార్యనిర్వాహక వర్గము కలిగి యుండవలెను.

(3) స్త్రీ, శిశు సంక్షేమ సంస్థల కార్యనిర్వాహక వర్గములలో తగినంత మంది స్త్రీలు సభ్యులుగా నుండవలెను.

(4) అన్ని కులములు, వర్గములు, మతముల వారికి సంస్థయందు ప్రవేశముండవలెను.

(5) ప్రతి సంక్షేమ కార్యక్రమ నిర్వహణకు తగిన శిక్షణ పొందిన ఉద్యోగి ఉండవలెను.

(6) సంస్థ పేరిట ఏదేని బ్యాంకులోగానీ, తపాలా బ్యాంకులోగానీ అకౌంటు ఉండవలయును.

(7) సంస్థ ఆదాయ వ్యయములు, కార్యక్రమములు వివరముగా తెలుపు లెక్కల పుస్తకములు, రిజిష్టర్‌లు వివరముగా వ్రాయుచుండవలెను.

II. గ్రాంట్లు యీ క్రింది అంశములకై యివ్వబడును:

(1) సంస్థ యొక్క కార్యక్రమముల అభివృద్ధి, విస్తరణ కొరకు.
(2) సంస్థయొక్క సేవా కార్యక్రమములను పటిష్టము చేసి, వృద్ధి చేయుటకు.
(3) భవన నిర్మాణమునకు లేక వున్నభవనములకు మార్పు, చేర్పులకొరకు.
(4) మొబైలు వ్యాను.

III. గ్రాంటు మొత్తములు, నిబంధనలు:

సంస్థలు ఒక సంవత్సరమునకు గ్రాంట్లకై (ఏప్రిల్ 1961 నుండి మార్చి 1962 వరకు) దరఖాస్తు చేయవచ్చును. ఐదు లేక అంతకన్న ఎక్కువ వయస్సుగల సంస్థలు మూడవ ప్రణాళిక యొక్క ఐదు సంవత్సరములకు దరఖాస్తు చేయవచ్చును.

గ్రాంటు మొత్తములు, గ

జిల్లాజడ్జిచే నేరస్తులకు శిక్షలు విధింపు

8 మందికి జన్మఖైదు, 1 కమందికి 18 నెలలు కఠిన శిక్ష

(మా విలేఖరి)

నిజామాబాదు, ఫిబ్రవరి 17

నిజామాబాదుజిల్లాసెషన్స్ కోర్టుజడ్జి ఎమ్. పోచిగాడు మరియు 7 గురికి 302 ఇ.పి.సి చట్టప్రకారము యావజ్జీవ శిక్ష విధిస్తూ పదమగ్గురికి సంవత్సరన్నర కఠిన శిక్షచెబుతూ తీర్పు చెప్పారు.

కావలెను

టెంట్స్ మరియు లేడీస్ పని బాగుగా తెలిసిన దర్జీలు కావలయును. మేనేజర్, రామ్ డెకొరేస్, ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాను కలుసుకొనండి.

నేటి రాత్రి

ఈగల్ ఫిలిమ్స్:

ఉజాల

చిత్రా

నికింద్రాబాద్.

ఆటలు: 3-3, 6.30, 9 30 గం॥

మహేశ్వరిపిక్చర్స్ విడుదల.

Trupix)

అరకులోయ ప్రాజెక్టు

వివిధ విషయాలందు తగు ప్రగతి సాధన

విశాఖపట్టణం, ఫిబ్రవరి 17

విశాఖపట్టణం జిల్లా యందలి అరకులోయ ప్రాజక్టు కొండజాతులవారి సంక్షేమమునకు, అచటి భూసారము వల్ల లాభమును పొందుటకు ఉద్దేశింపబడి మంచి ఫలితాల నిచ్చుచున్నది. ఈ లోయ ఏజన్సీ ప్రాంతాలందలి ఒక భాగము మాత్రమే, ఇది 9 మైళ్ళ పొడవు 2 మైళ్ళ వెడల్పు కలిగి యిరువైపుల 30 గ్రామాలను కలిగియుంది. ప్రజారోగ్య విషయంలో క్రిములతో వ్యాపించు మలేరియా నరికట్టుటకు మందు చల్లు విభాగ మొకటి పని చేయుచున్నది ఇంతవరకు 2 పర్యాయాలు మందు చల్లబడినా సత్ఫలితాలు లేనందున మళ్ళీ చల్లు ప్రతిపాదన ఉంది.

సాధారణ వ్యవసాయమే కాక రైతులు పండ్లను, యితర వాణిజ్య పంటలను పండించుటయందు శ్రద్ధ వహించునట్లు చేయుటకు తగు ప్రయత్నాలు జరుగుచున్నవి లోయ ప్రాంతంలో కాఫీ, ఆలుగడ్డలు, పైన్ ఆపిల్, చెరకు పండించవచ్చును వ్యవసాయ యోగ్యమైన భూమి పరిమితము కలదై రోజు రోజుకు జనసంఖ్య పెరుగుచున్నందున కొండజాతులవారు "పోడూ" వ్యవసాయము నవలంబించుచున్నారు. ఇట్టి వ్యవసాయము నానాటికి పెరుగుచున్నందున అడవి క్షీణించుచున్నది. ఏదైనా జీవనాధారమును కలిగించు పంట ఉత్పత్తిని కొండజాతులవారికి చూపి పోడూ పద్ధతినుండి వారిని విముఖులను చేయుట యెంతైనా అవసరము. ఈ విషయంలో తుడుము, నందివలస, జన్నంగూడ, పంతులచింత గ్రామాలలో రైతులకు వివిధ పంటల లాభాలను గూర్చి తెలుపుటకు అప్పుడే ప్రదర్శనలు ఆరంభింపబడినవి. భూమిని ఎన్నుకున్న పిదప తగు పండ్లజాతి మొక్కలను అభివృద్ధి చేయాలని బోధింప బడుచున్నది ఇంతవరకు కాఫీ, మామిడి, పైన్ ఆపిల్ తోటలను పెంచుట ప్రారంభింపబడింది. అన్ని పంటలకన్నా పైన్ ఆపిల్ శీఘ్రంగా పంట నిస్తుంది కనుక చాలమంది దీనిని చేపడుతున్నారు. కొన్ని గ్రామాలందు సముద్ర దీవి పత్తి పండింప బడుచున్నది.

కొండ తెగలవారు చాలా మటుకు వ్యవసాయమే జీవనాధారంగా కలిగియున్నందున పశు సంపద వారికి ముఖ్యమైన విషయం. స్థానిక పశువుల సంతతి నభివృద్ధి చేయుటకు 7 ఆలోతు ఎద్దుల కేంద్రాలు యేర్పాటు చేయబడినవి. రెండు పశువైద్య కేంద్రాలు కూడ స్థాపించ బడినవి.

నీటి పారుదల విషయంలో రు. 39,640 ఖర్చుతో 44 పథకాలు చేపట్టబడి యింతవరకు 22 పూర్తి కావింప బడినవి. ఈ పథకాలన్నీ 204 ఎకరాలకు నీటిని యివ్వగలవని అంచనా పడుచున్నది 55 పాఠశాలలందు 1852 గురు బాలురు, 670 గురు బాలికలు విద్యాభ్యాసం చేయుచున్నారు. గన్నెలా, కిల్లోగూడ లందలి పాఠశాలలను ప్రాజక్టు ఫండులతో, సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసయిటీ ఫండులతో నిర్వహిస్తున్నారు. కిల్లోగూడ పాఠశాలను 1959 ఏప్రిల్ నుండి ప్రభుత్వం చేపట్టింది. సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసయిటీ నిర్వహించుటకు అయిష్టత తెలుపగా ప్రభుత్వం చేపట్టాల్సి వచ్చింది. గోనెల్లలో 58 అక్టోబర్ 2 న, కిల్లోగూడలో 56 ఏప్రిల్ 8 న పాఠశాలలు ఆరంభింప బడినవి.

కిల్లోగూడలో నిర్వహింప బడుచున్న ఆశ్రమ పాఠశాల ఆధ్వర్యమున 75 గురికి, గన్నెలా పాఠశాల పర్యవేక్షణ 40 గురికి వసతిగృహ మేర్పాటు గలదు. గన్నెలా పాఠశాలలో ప్రతి విద్యార్థికి రు. 15 వసతి గృహ ఖర్చులకై యివ్వబడుచున్నవి.

రు. 37,500 ఖర్చుతో పాఠశాల భవనము, డైనింగుహాలు, 2 ఉపాధ్యాయుల క్వార్టర్లు, యితర సిబ్బంది క్వార్టర్లు నిర్మించబడినవి. వసతి గృహ విద్యార్థులకు బ్లాంకెట్లు, మూడేసి జతల గుడ్డలు, మంచములు తదితర వస్తువులు యివ్వబడినవి. గన్నెలా పాఠశాలను దర్శించిన పెద్దలు చాలా మంది అది పనిచేయుటను చూచి మిక్కిలి సంతసించుటేకాక వృత్తి విద్యను ప్రవేశ పెట్టాలని సూచించారు. అందుకై రు. 6000 ఖర్చుతో భవన విస్తృతి పథకం చేపట్టబడింది.

సాంఘిక విద్య, స్త్రీల సంక్షేమ కార్యక్రమాలు, రాకపోకల సౌకర్యాలు, సహకార సంఘాల స్థాపన యిచట నిర్వహింపబడుచున్న యితర అభివృద్ధి పనులలో పేర్కొదగి యున్నవి.

ప్రాజెక్టు ప్రాంతములో 6 వయోజన విద్యా కేంద్రాలు నిర్వహింపబడుచున్నవి. వీటిలో సగటున 20 మంది విద్య నేర్చుకొనుచున్నారు. ఈ కేంద్రాలకు వయోజన విద్యా పటములు సరఫరా చేయబడినవి.

కొండ తెగలలో సహకారం పెంపొందించుటకు యువక సంస్థలు నెలకొల్పబడినవి. ఈ సంస్థలు శ్రమదానము అభివృద్ధి చెందించిన వ్యవసాయ పద్ధతులు, మేలురకం పరికరాల ఉపయోగం, పచ్చి ఎరువు ఉపయోగం, బహుముఖ సహకార సంస్థలందు సభ్యులను చేర్పుట, షేర్ ధనమును సేకరించుట, తదితర విషయాలందు శ్రద్ధ వహించుచున్నవి. శిక్షితులైన గ్రామ సహాయకులు సమాజాభివృద్ధి కార్యక్రమమును గూర్చి తమ తమ గ్రామాలందు ప్రచారమును చేయుచున్నారు. 7 ప్రత్యేక శిబిరాలలో 230 గ్రామ సహాయకులకు, 15 గ్రామ సహాయక శిక్షణ శిబిరాలలో 465 మందికి శిక్షణ యివ్వబడినవి, మొత్తంపై వివిధ గ్రామాలందు 21 శిబిరాలలో 646 గురికి శిక్షణ యివ్వబడింది.

భజన మండలులకు, నాటక సంఘాలకు సంగీత పరికరాలు, అవసరమగు దుస్తులు యివ్వబడినవి. అరకులో ఒక సమాజ వికాస కేంద్రం, యందపల్లి వలసలో ఒక భజన మందిరము నిర్మింపనైనవి గంగుడ్డిలో సమాజ వికాస కేంద్రమును ప్రారంభించుటకు శ్రీ బురిడి ఏసుదాసు ఒక షెడ్ను దానంచేశారు. అట్లే శ్రీ శాంతచంద్రదాస్ లింగనాడలో మరో షెడ్ను బహూకరించారు కించుమండ గ్రామములోకూడ గ్రామస్థులు ఒక గుడిసెను బహూకరించారు. దుంబ్రిగూడ, కిరలంగి, కిల్లోగూడ, అరకు గ్రామాల్లో రచ్చకట్ట నిర్మించబడినవి. అరకు, దుంబ్రిగూడ, పాడిరంగిని, జడ్డిపనస, కిల్లోగూడ, లియంగొండ, గోరాపూర్, మాడగాడ, సొవ్వ, నిమ్మగడ్డ, లోతేరు, గన్నెల, కొత్తవలస, బోసుబేడ, హట్టగూడ, రంగీలి సింగి గ్రామాలందు రేడియో సెట్లు యివ్వబడినవి.

కరీంనగరంలో సర్వోదయ దినము

కరీంనగరం, ఫిబ్రవరి 17

గాంధీజీ అస్థిక నిమజ్జన దినము పురస్కరించుకొని తేది 12-2-1961 నాడు కరీంనగరంలో జిల్లాసర్వోదయ మండలి పక్షమున బేసిక్ ట్రేనింగ్ స్కూలు హాలులో ఒక సమావేశము జరిపి గాంధీజీకి శ్రద్ధాంజలి సమర్పించబడెను. సామూహిక ప్రార్థనానంతరము ఒక గంట సూత్రయజ్ఞం జరుపబడెను ఈ కార్యక్రమంలో బి.టి.ఎస్. విద్యార్థులందరు పాల్గొన్నారు. అనంతరము శ్రీ కె రామమోహనాచార్యులు (ప్రధానోపాధ్యాయులు) గారు మాట్లాడుచు 12 వ ఫిబ్రవరికి ఎలాంటి స్థానములకలదో వివరిస్తూ తమ పాఠశాలనుండి 800 మంది తలకొకనూలు చిలపచొప్పున సమర్పించుచున్నామని ప్రకటించారు. తర్వాత జిల్లా సర్వోదయ మండలి సంయోజకులు శ్రీ బి వెంకటరామారావు గారు మాట్లాడుతూ గాంధీజీకి రాట్నముపై నూలు వడకుటయనిన చాలా ప్రియమయిన కార్యక్రమమనియు, శ్రమదానము ద్వారా సమర్పించిన ఒక్కొక్క నూలుచిలప సర్వోదయ సమాజస్థాపనకై ప్రజా సమ్మతికి ప్రతీకమనియు అన్నారు. సర్వసేవా సంఘ ఆదేశానుసారము విద్యార్థులు ముఖ్యముగా పునాది విద్యను, నయీ తాలీమును ప్రేమించువారందరును 25 లక్షల సూత్రాంజలిని సమకూర్చుటలో తోడ్పడవలె నన్నారు.

మద్య నిషేధ కార్యక్రమమును గూర్చి మాట్లాడుతు తెలంగాణలో సంపూర్ణముగా మద్యనిషేధమును తెచ్చుటకు ప్రజలందరు తమతోడ్కెను వెల్లడించాలనియు, గౌ॥ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ(అబ్కారీ శాఖా మాత్యులు)గారును మరియు ప్రభుత్వమును సంవత్సరము పేరిట 5 ముఖ్య దినములలో మద్య విక్రయశాలలను మూసివేయుటకై తీసుకున్న చర్యకు ధన్యవాదములు తెల్పినారు. ఇక ముందు పూర్తి తెలంగాణలో మద్యనిషేధమును పెట్టుటలో సాహసించవచ్చునని తమ ఆశాభావమును వెలిబుచ్చారు.

ఇంకా మాట్లాడుచు ప్రతి సారి జాతీయవిప్లవాత్మక కార్యక్రమాలలో భాగస్వామియనుచు ముందడుగువేసి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు కరీంనగరము బేసిక్ ట్రేనింగ్ స్కూల్ను అభినందించారు.

తర్వాత జైజగత్ నినాదములతో, రామధున్‌తో సమావేశము ముగించబడెను.

కరువు పనులకు రూ. 6 లక్షలు మంజూరు

నిజామాబాదు జిల్లా పరిషత్తుచే

నిజామాబాద్, ఫిబ్రవరి 17

నిజామాబాదుజిల్లాపరిషత్తుమొదటి స్థాయి సంఘం ఫిబ్రవరి 11 న కార్యాలయములో సమావేశమై కరువు ప్రాంతపుపోట్ల రోడ్లువేయుటకు ఆరు లక్షల రూపాయలు మంజూరు చేసింది.

మెటల్ రోడ్లు:- పిట్లం రాంపూర్ రోడుకు నలభై వేలు, హైవే నుండి దోమకొండ గ్రామమువరకు ఇరవయి అయిదు వేలు, రామరెడ్డి నుండి ఉప్పల్ వాయి యాభై వేలు.

మొరం రోడ్లు:- బేంగల్ నుండి మెదోర నలభై రెండు వేల ఏడువందలు, రాంపూర్ కలాన్ నుండి మీడిల్ చెరువరకుఇరువై అయిదువేలు కామారెడ్డినుండి రాజంపేటవరకు ఇరువై అయిదు వేలు, ఎర్రపాడు నుండి దొమ్మివరకు ఇరువై అయిదు వేలు, మోతెనుండి బేంగల్ వరకు 48800, దోమకొండనుండి బీబిపేట ఒక రూపాయలు, మద్దిల్ చెరువునుండి వాజీద్‌నగర్ యాభై వేలు, మరియు కలవట్ల నిర్మాణంగురించి లక్షమూడు వేల రూపాయలు.

చలన చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

చలన చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు ఇవ్వడంలో లక్ష్యం ఉత్తమ, కళా ప్రమాణాలు సాంకేతిక ప్రమాణాలూగల చలన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించడమేనని కేంద్ర సమాచార రేడియో శాఖ మంత్రి డాక్టరు బి.వి. కేస్కర్ మొన్న లోక్ సభలో శ్రీ ఉస్మాన్ అలీఖాన్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెప్పారు.

భారతీయ చలన చిత్రాలకు యీ బహుమతులు ఇవ్వబడుతున్నాయనీ ప్రతి భారతీయ భాషలోనూ నిర్మించిన మూడు ఉత్తమ కథాచిత్రాలకు ప్రాంతీయ బహుమతులు కూడా ఇవ్వబడుతున్నాయనీ ఆయన తన సమాధానంలో తెలియజరిచారు.

శ్రీ ఆళ్వారు స్వామి మృతికి శ్రద్ధాంజలి

కరీంనగరం, ఫిబ్రవరి 17

తేది 8-2-61 నాడు కరీంనగరము సారస్వత జ్యోతి సంచారక గ్రంథాలయములో సభ్యులు, కార్యకర్తలు సమావేశమై శ్రీ వట్టికోట ఆళ్వారు స్వామిగారి అకాల మరణము పట్ల సంతాపము ప్రకటిస్తూ తీర్మానముచేసి రెండు నిమిషములు మౌనముగా నిలిచిరి. జిల్లా గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ బి. వెంకటరామారావుగారు స్వర్గీయ శ్రీ ఆళ్వార్ స్వామిగారి సేవను ప్రశంసిస్తూ ఈవిధముగా మాట్లాడినారు: దేశోద్ధారక గ్రంథమాలనే కాకుండా వారు తెల్గు సాహిత్యరంగమున బహు ముఖముగ చేసినసేవ అమోఘమయినది. రాజకీయముగా వారు ఒక పార్టీ ఆశయములకు సన్నిహితులై యున్నను వారు ప్రజల మనిషిగా అందరి మన్ననలను అందుకొని కలుపుగోలుగా మెదలుచు అందరితో సహకరించెడివారు. ఆయన అకాల మృత్యువు వాతబడటంతో తెలుగు సాహిత్యలోకానికి తీరనినష్టం కలిగినది. ఆయనతో కలిసి మెలిసి యుండే భాగ్యం నాకు కలిగినందుకల్లా మేమంతా ఒకే కుటుంబం వారని అనిపిస్తుండేది. సహృదయుడయినఆయన మరణవార్త జ్ఞప్తికి వచ్చినపుడల్లా నా హృదయమునకు తీరని బాధ కలుగుచున్నది. వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుచున్నాను అని శ్రద్ధాంజలి ప్రకటించారు.

సింహాచలంలో శ్రీరామ మహాక్రతువు

సింహాచలం, ఫిబ్ర 17

సింహాచలము కొండమీద ది. 28-4-1961 మొదలు 19-5-61 వరకు శ్రీమాన్ తిరుడ్డి శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారిచే ఎనిమిదవ శ్రీరామ మహాక్రతువు, గాయత్రీ పురశ్చరణము జరిపించుటకు నిర్ణయింపబడినది ఇందునుపురస్కరించుకొని "శ్రీరామ రాజ్యము" అను విషయమును గురించి ఇంగ్లీషు భాషలోగాని లేక తెలుగులోగాని పద్యరూపముగగాని లేక గద్యరూపముగగాని వ్యాసములు వ్రాసి 30-3-61 తేదీలోపుగ పంపవలసినదిగ అందరిని ఆహ్వానించుచున్నాము. ఇందు ఉత్తమమైన వ్యాసములకు రూ. 116,58,25 చొప్పున మూడేసి బహుమతులివ్వబడును.

బహుమతి నిర్ణేతలు:- ఇంగ్లీషు వ్యాసములకు:

బచ్చు జగన్నాథదాసుగారు (రిటైర్డు సుప్రీంకోర్టు జడ్జి, ద్వితీయ వేతన నిర్ణాయక సంఘాధ్యక్షులు) న్యూఢిల్లీ, డా॥ స్వామి జ్ఞానానందగారు, డి యస్సి.(ప్రాగ్) పి.హెచ్.డి. (ఎల్. పూల్), వాత్తేరు. ఎం. అనంతశయనం అయ్యంగారు, ఇండియా పార్లమెంటు స్పీకరు, న్యూఢిల్లీ, కె. ఎస్. కృష్ణన్ గారు, డైరెక్టరు, నేషనలు లేబొరేటరీ. న్యూఢిల్లీ. తెలుగు వ్యాసములకు:- మధ్వశ్రీ కాశీ కృష్ణమాచార్యులుగారు. గుంటూరు. గుదిమెళ్ళ వరదాచార్యులుగారు. సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్, చిట్టిగూడూరు. కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు, హైద్రాబాదు. జటావల్లభుల పురుషోత్తంగారు. ఎం. ఎ. విజయవాడ.

ఈ క్రతువునందు శ్రీమద్రామాయణ వాఙ్మయ ప్రదర్శనము ఏర్పాటు చేయబడినది, ఇందు ప్రదర్శించుటకై మీవద్దనున్న శ్రీ రామాయణ గ్రంథములు ఏ భాషలో ఏ లిపిలోగాని, ముద్రితములు, అముద్రితములు అయియున్న వాని నన్నిటిని, మరియు శ్రీరామ చరితకు సంబంధించిన అన్ని విధములైన చిత్రములను దిగువ అడ్రసుకు పంపించగోరుచున్నాము.

"కార్య నిర్వాహణాధికారి, శ్రీరామ మహాక్రతు కార్యాలయము, సింహాచలము, విశాఖ జిల్లా".

గాయత్రీ మహామంత్ర పురశ్చరణము

సింహాచలం, ఫిబ్ర 17

సింహాచలము కొండమీద ది. 28-4-1961 తేదీ నుండి 19-5-61 తేదీ వరకు 21 రోజులు ఎనిమిదవ శ్రీరామ మహాక్రతువు జరుగును. ఇందు ముఖ్యముగ ద్విజులగు విద్యార్థులు మున్నగు లౌకికుల కొరకై ఈ 27 రోజులు గాయత్రీ మహామంత్ర జప, హోమ, తర్పణాది రూప పురశ్చరణ కార్యక్రమము ఏర్పాటు చేయబడినది. గాన ఇందుచేరి గాయత్రీ మహామంత్ర జపానుష్ఠానమును గావించుకొనవలసినదిగ ద్విజులగు కాలేజీలలోని, హైస్కూళ్ళలోని విద్యార్థుల నందరిని ఇందుమూలముగ ఆహ్వానించుచున్నాము. ఇంతవరకు ఉపనయనములు కానివారున్నచో తోరినచో అట్టివారికందరికిని ఉచితముగా ఉపనయనములు కూడ గావింపబడును.

బ్రిటిష్ భారత దేశాలమధ్య 1961 లో వాణిజ్యం

లండన్, ఫిబ్రవరి 17

1961 లో భారత దేశము బ్రిటన్ నుంచి పౌ 15,00,94,000 లు చేసే సరుకులను కొన్నది; బ్రిటన్‌కు పౌ 14,92,86,000 లు చెసే వస్తువులను భారత దేశం విక్రయించినది. 1960 డిసెంబరులో బ్రిటన్‌తో చేసిన వాణిజ్యంలో భారత దేశం సాలీన పౌ 85,95,000 లు నిలవ ఉన్నది. 1959 డిసెంబరులో ఈ పద్దున నిలవ పౌ 99,91,000

1960 డిసెంబరులో బ్రిటన్ కు పౌ 1,57,40,000 ల విలువగల వస్తువులను ఎగుమతి చేసింది. భారతదేశం దిగుమతులు పౌ 1,21,42,000.

1960 లో బ్రిటన్‌కు భారతదేశం ప్రధానముగా తేయాకుఎగుమతి చేసింది పౌ 6,89 92,000 లు చేసే తేయాకు కొన్నది బ్రిటన్. భారత దేశంచేసిన మిగతా ఎగుమతులు నూలు పౌ 1,45 49,000; తోలుసామానులు పౌ 1,30,20,000; పొగాకు పౌ 91,93,000; గొర్రెఉన్ని పౌ26.54,000 క్రూడ్ఆయిల్స్ పౌ 40,81,000; రసాయనాలు పౌ 19,19,000.

1960 లో భారత దేశానికి బ్రిటన్ పంపించిన ఎగుమతులలో ప్రధానమైనవి యంత్రాలూ, రోడ్డు వాహనాలూ, విమానాలూ, ఇనుమూ, ఉక్కూ.

ఆకాశవాణి వార్తా ప్రసారాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

ఆకాశవాణి వార్తాప్రసారాలశాఖ తన కార్యక్రమాలను విస్తృతంచేసుకుంటోందా, అలాఅయితే కొత్తగా ఏర్పాటుచేసిన శాఖలేమిటి? అని మొన్న లోక్‌సభలో శ్రీకాళికాసింగ్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ ఆశాఖ కార్యకలాపాలను విస్తృతం చేయడానికి సమర్థతను పెంపొందించడానికి నిరంతర కృషి సాగుతోందనీ, కేంద్ర సమాచార రేడియోశాఖమంత్రి డాక్టరు బి.వి. కేస్కర్ తెలియజేశారు.

గుజరాత్ రాష్ట్రం ఏర్పడడంతో అహమదాబాదులో ఒక కొత్త ప్రాంతీయ వార్తా ప్రసారశాఖను ఏర్పాటు చేశారనీ మంత్రి చెప్పారు. నేపాలీ, ఇండోనీషియన్ భాషలలో కొత్తగా రెండు వార్తా ప్రసారశాఖలు ప్రారంభించారు.

వార్తా సంస్థల సౌకర్యాలు సరిగా లేని ప్రాంతాలలో రోజులో కొద్ది కాలంమాత్రమే పనిచేసే విలేఖరులను నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

టాగూర్ గురించి శ్రీరిచర్డ్ ప్రసంగం

మద్రాస్, ఫిబ్రవరి 17

మదరాసు రాష్ట్ర టాగోర్ శతజయంత్యుత్సవ సంఘం ఆధ్వర్యాన ఈనెల 14 వ తేదీ సాయంకాలము మద్రాసు నగరములోని శ్రీనివాస శాస్త్రి హాలులో "టాగోర్" నుగురించి శ్రీరిచర్డుచర్చ్ ప్రసంగించారు. సభకు డాక్టరు సి.పి. రామస్వామి అయ్యర్ అధ్యక్షత వహించారు.

శ్రీచర్చ్ ప్రఖ్యాత బ్రిటిష్ కవి-నవలా రచయిత. టాగోర్ శతజయంత్యుత్సవాల సందర్భంలో భారతదేశములో పర్యటించుచున్నారు. టాగోర్ కృషిగురించి బొంబాయి, ఢిల్లీ, కలకత్తాలలో ప్రసంగించారు. శాంతి నిశేతనానికి వెళ్ళి వచ్చారు.

అంగ్ల రచయితలలో శ్రీచర్చ్ చాలా బహుమతులు పొందారు. టాగోర్ అంటే చాలా అభిమానం ఈనెల 18 వ తేదీన సాయంకాలం బ్రిటిష్ కౌన్సిల్ గ్రంథాలయంలో "ఆన్ అపోజిషన్ ఆఫ్ ప్రోజ్ అండ్ పొయిట్రీ" అనే అంశంపై ప్రసంగించారు శ్రీచర్చ్.

రాజస్థానీ ప్రగతి సమాజ్ కార్యవర్గం

హైద్రాబాదు, ఫిబ్ర 17

రాజస్థానీ ప్రగతి సమాజ్ కు నూతన సంవత్సర అధ్యక్షులుగా శ్రీ రాంనివాస్ శర్మ ఎన్నికైనారు. శ్రీ రాధాకృష్ణన్ ఉపాధ్యక్షులు, శ్రీ చగన్‌లాల్ విజయవర్గీయ, శ్రీ హీరాలాల్ లాహితి, శ్రీ మున్నాలాల్ మిశ్రా ప్రభృతులు ప్రధాన, సహాయ కార్యదర్శులు, కోశాధికారి పదవులకు ఎన్నికైనారు. శ్రీ యుతులు బంకతలాల్, బద్రీకా, మాంచంద్ గోయల్, శ్రీ కిషన్‌ధూత్, ధన్‌రాజ్ అగర్వాల్, రాందయాల్ సాబు, భగవాన్ దాస్ తంగ్సాలీ, హరిరాం మంథన, బద్రీనారాయణ్ రోతి, డి. ఎల్. అగర్వాల్, శ్రీమతి రతన్‌దేవి, రట్టిలు సభ్యులుగా ఎన్నికైనారు. బేగంబజార్‌లోని గోపీకృష్ణ భవన్‌లోకి సమాజ్ కార్యాలయం తరలించబడింది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 17

ప్రారంభం	32-49
ముగింపు	32-32

రాకపోకలు

లఘుపరిశ్రమలు, ఎగుమతులు శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఫిబ్రవరి 10 వ తేదీన నల్గొండ సందర్శించారు. అక్కడ ఆయన జిల్లా పరిషత్తు బడ్జెటు సమావేశానికి హాజరయినారు. కేంద్ర బ్యాంకులో జరిగిన స్థానిక పారిశ్రామికవేత్తలు, సహకార సంస్థల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఫిబ్రవరి 19 వ తేదీ ఉదయం 8 గంటలకు బయలుదేరి సదాశివపేట వెళ్ళి, అదేరోజు మ. 12.30 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

ఆయన తిరిగి 22 వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరి నిజామాబాదు వెళ్ళి అదేరోజు రాత్రి 12 గంటలకు నగరానికి వస్తారు.

ఆరోగ్య, వైద్యశాఖల మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఫిబ్రవరి 20 వ తేదీ ఉ॥ 9-55 గంటలకు బొంబాయి నుండి విమానంలో హైదరాబాదు చేరుకుంటారు.

తిరిగి 22 న బైలుదేరి విమానంలో ఢిల్లీ వెళ్తారు. అక్కడినుంచి జెనారసు వెళ్లి 28 న హైదరాబాదుకు వస్తారు.

నేషనల్ టోబాకో కంపెనీ బూకౌటు నిషేధం

హైదరాబాద్, ఫిబ్రవరి 17

గుంటూరులోని నేషనల్ టొబాకో కంపెనీ (ఇండియా) లిమిటెడ్ యజమానులూ, వారిముఖ్యమైన శ్రీ ఎం. కాళిదాసు, శ్రీ పి. సుందయ్య విషయంలోనూ, ఇంకా 29 మంది ఇతర వర్కర్ల విషయంలోను. 1961 జనవరి 2 వ తేదీ నుంచి లాకౌటు ప్రకటించారు. అయితే యీ కంపెనీ వర్కర్లకూ, యజమానులకు మధ్య ఏర్పడిన వివాదం, పరిష్కారార్థం గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదింపబడినది కాబట్టి లాకౌటు కొనసాగింపును నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుచేసింది.

మధ్యభారత్ ఇంటర్ మెట్రిక్ పరీక్షలు

భోపాల్ సెకండరీ విద్యాబోర్డు కార్యదర్శి తెలిపిన సమాచారం ప్రకారం మధ్యభారత్ ఇంటర్, మెట్రిక్యులేషన్ పరీక్షలు 1961 ఏప్రిల్ 4వ తేదీ నుంచి ప్రారంభంకానున్నట్లు హైద్రాబాదు చాదర్‌ఘాట్ ప్రభుత్వోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ తెలియజేస్తున్నారు. అభ్యర్థుల తాలూకు హాల్ టికెట్లు 1961 మార్చి 16వ తేదీ నుంచి ఇవ్వబడతాయి.

రాగి తీగెల ఉత్పత్తి అభివృద్ధికి ముడిసరకు కొరతే అవరోధం

విజయవాడ యూనిట్ ప్రతినిధి ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 17

రాగితీగెలు ఉత్పత్తిచేసే విభాగము 1950 లో యిక్కడ ప్రీమియర్ మెటల్ వర్క్సుకు కేటాయించబడింది. కొన్ని నెలల తర్వాత నెలకొల్పబడ్డ అవసరయంత్రాలతో రోజుకుబదే షిఫ్టు 8 గంటలకాలం పనిచేస్తూ నెలకు 50 టన్నుల తీగె ఉత్పత్తి చేయబడుచున్నది.

రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు వినియోగపడే తీగెను యీ ఒక్క సంస్థకుచెందిన విభాగమే ఉత్పత్తిచేస్తున్నది. ముడిసరుకు సరిగా సరఫరా కానందున పరిశ్రమలో పనిచురుకుగా సాగటంలేదని, దీనిని గురించి ప్రభుత్వానికి వివరించి, సంస్థకు యిబ్బందికలుగకుండా తగుచర్యలు తీసుకోవలసిందని కోరటం జరిగిందని పరిశ్రమ ప్రతినిధి వెల్లడించారు, విద్యుత్ అవసరాలకు కావలసిన తీగెను ఉత్పత్తి చేయుటకే యిక్కడ యెక్కువ ప్రాముఖ్య మివ్వబడుచున్నదని, కొత్తగా యిలాంటి విభాగాలను ప్రారంభించే ముందు ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహించబడుతున్న యీ సంస్థకు చెందిన కార్యక్రమ నిర్వహణకు అవసరమయ్యే ముడిసరుకును సమృద్ధిగా సరఫరా చేయాలని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

నిజామాబాదులో పశుప్రదర్శనం

నిజామాబాద్, ఫిబ్రవరి 17

తెలంగాణా ప్రాంతపు చతుర్థ పశుప్రదర్శనాన్ని నిజామాబాదులో ఈమధ్యన 85 సంవత్సరాల స్థానిక వృద్ధుడు శ్రీ సుంకట పెద్దశాయన్న ప్రారంభించారు.

ఈ ప్రదర్శనలో మొత్తం 373 పశువులనూ, 12 గొర్రెలు, మేకలనూ, 18 కుక్కలనూ, 87 పక్షులను ఉంచారు ఉత్తమమైనవిగా ఎన్నికచేసిన పశువులు మొదలైనవాటికి 96 బహుమతులనూ, 3 రోలింగ్ షీల్డులను, ఒక వెండి రోలింగ్ కప్పును బహూకరించారు. దియోన్నీజాతికి చెందిన ఒక కోడెదూడ ప్రదర్శనలో కంఠటికి ఉత్తమమైనదిగా ఎన్నిక చేయబడింది, రాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ మందుముల నర్సింగరావు బహుమతులు పంచిపెట్టారు. ఉపయోగకరమైన ఇత్తడిపనిముట్లు బహుమతులుగా ఇవ్వబడినవి. ప్రదర్శనం జరిగిన రెండు రోజులలో 8,000 మందికి పైగా ప్రజలు వచ్చారు.

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవింద రామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మిసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవింద రామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల (తెలుగు అనువాదము) డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

(శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 1-50

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైద్రాబాద్.

బహుజన ట్రస్టు సహాయార్థం ప్రత్యేక నాటక ప్రదర్శనము

హైద్రాబాదు, ఎగ్జిబిషన్ థియేటర్‌లో

ఆదివారం 19-2-61 రాత్రి 10 గంటలకు

శ్రీ రాజరాజేశ్వరీ నాట్యమండలి, విజయవాడ వారిచే

చింతామణి

ప్రఖ్యాత సినీ మరియు నాటకబృందముతో

బిల్వమంగళ- సి. పి సూరిబాబు
భవానీశంకరుడు- శ్రీ B V బ్రహ్మయ్య
సుబ్బిపెట్టి- శ్రీ రేలంగి వెంకట్రామయ్య ప్రఖ్యాత సినిమానటుడు.
దామోదర- శ్రీ మోదుకూరి సుబ్బారావు. చింతామణి- శ్రీమతి రాజేశ్వరి.
రాధ- శ్రీమతి రాధారాణి (సినినటి)
శ్రీహరి- సూరవరపు వేంకటేశ్వరులు

రేట్లు: రూ. 116, 58, 25, 10, 5, 3.

అడ్వాన్సు బుక